తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

ఆదివారం నవంబర్ 09 2025 | సంపుటి :03 | సంచిక :129 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131

# మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్



## రాహుల్ చేపలవేటపై మోదీ సెటైర్

**రాహుల్ గాంధీ చేపలవేటపై ప్రధాని మోదీ సెటైర్: బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ మత్స్యకారులతో కలిసి చేపల వేట కోసం చెరువులోకి దిగడాన్ని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు.**

**మోదీ వ్యంగ్యం: ఎన్నికల్లో మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారంటూ మోదీ సెటైర్ వేశారు.**

**రాహుల్ చేపల వేట వివరాలు: కొన్ని రోజుల క్రితం బెగుసరాయ్ జిల్లాలో రాహుల్, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు ముకేశ్ సాహ్నీతో కలిసి చేపలు పట్టారు.**

**హామీలు: రాహుల్ గాంధీ మత్స్యకారుల సమస్యలు తెలుసుకుని, వేట నిషేధిత కాలంలో రూ. 5 వేల ఆర్థిక సాయం, బీమా సదుపాయం, చేపల మార్కెట్‌ల ఏర్పాటు వంటి హామీలు ఇచ్చారు.**

బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికార, విపక్ష పార్టీలు పదునైన వ్యాఖ్యలతో విమర్శలు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల చేపలవేట కోసం మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగారు. దానిని ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. బిహార్ చేపలను చూడటానికి పెద్దపెద్దవాళ్లు వస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. పేజి 2లో

## 'పేపర్‌లో మధ్యాహ్న భోజనమా'..!

## హృదయం ముక్కలైందన్న రాహుల్

**మధ్యప్రదేశ్‌లో మధ్యాహ్న భోజనం వివాదం: మధ్యప్రదేశ్‌లోని శ్యోపుర్ జిల్లా పాఠశాలలో చిన్నారులకు మధ్యాహ్న భోజనాన్ని న్యూస్‌పేపర్‌లో వడ్డించడంపై వివాదం.**

**రాహుల్ గాంధీ స్పందన: కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఈ దృశ్యాలను 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేసి, తన హృదయం తల్లడిల్లిందని, దేశ భవిష్యత్తుకు కనీస గౌరవం దక్కడం లేదని విమర్శించారు.**



2లో

## అవును.. లాలూ తరహాలో కుంభకోణాలు చేయలేరు:

## అమిత్ షా




2లో

**పూర్ణియాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ.. ప్రతి అక్రమ వలసదారుడిని గుర్తించి దేశం నుంచి బహిష్కరిస్తామన్నారు.**



## ఎర్రచందనం గోదామును పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్



మామండూరు: తిరుపతి జిల్లాలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటించారు. మామండూరు అటవీ ప్రాంతాన్ని సందర్శించి అక్కడ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఎర్రచందనం, అంకుడు, తెల్లమద్ది, వెదురుతో పాటు శేషాచలంలో మాత్రమే కనిపించే అరుదైన మొక్కలు పరిశీలించి అటవీ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. నేపియర్ రిజర్వ్ ఫారెస్ట్ వద్ద ఉన్న వాచ్ టవర్ నుంచి మొత్తం అటవీ ప్రాంతాన్ని వీక్షించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధక ఆపరేషన్స్, టాస్క్ ఫోర్స్, అటవీ సిబ్బంది కూంబింగ్ తదితర వివరాలను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. మంగళంలోని ఎర్రచందనం గోదామును పరిశీలించిన అనంతరం తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో అటవీ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# కుప్పం అభివృద్ధికి కొత్త దిశ



కుప్పంలో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, ఎస్ఐబీపీల ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన ఆమోదం తెలిపేస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు అత్యంత వెనుకబడిన ప్రాంతమైన కుప్పం ఇప్పుడు అభివృద్ధి చెందుతోందని, ఇక్కడ స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఏరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.

పేజి 2లో

- **రూ.2200 కోట్లతో 7 పరిశ్రమలు**
- **ఒకే రోజు 7 సంస్థలకు శంకుస్థాపన**
- **22,330 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి**
- **ఎగుమతుల హబ్‌గా కుప్పం తీర్చిదిద్దుతాం**
- **స్కిల్ డెవలప్‌మెంట్, మహిళా పార్కు**
- **100% సోలార్ నియోజకవర్గ లక్ష్యం**
- **వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూయర్ పాలసీ**
- **హంద్రీ-నీవా ద్వారా కరవు దూరం**
- **త్వరలో రూ.6,339 కోట్లతో మరో 8 సంస్థలు**

## ప్రజల దృష్టి మళ్లించేందుకే రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం: కిషన్ రెడ్డి



2లో

హైదరాబాద్: ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడరని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. హామీల అమలులో సీఎం రేవంత్ వైఫల్యం చెందారని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

## కళ్యాణదుర్గంలో భక్త కనకదాస జయంతి ఉత్సవాలు

**లోకేష్ చేతుల మీదుగా కాంస్య విగ్రహావిష్కరణ**

**9 అడుగుల కనకదాస విగ్రహం ఏర్పాటు**

**బైపాస్ సర్కిల్‌కు నామకరణం**

**వేలాది మందితో లోకేష్ భారీ ర్యాలీ**

**కురుబల ఆరాధ్య దైవంగా కనకదాసు**



2లో

# తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ప్రధాని మోదీ బర్త్‌డే విషెస్



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఇక, ఏపీ సీఎం చంద్రబాబు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా తెలంగాణ సీఎంకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

**రేవంత్‌రెడ్డి ప్రజాసేవలో కొనసాగాలి: చిరంజీవి**



రేవంత్‌రెడ్డికి ప్రముఖ నటుడు చిరంజీవి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో కొనసాగాలని పేర్కొన్నారు.

**రేవంత్‌కు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు**



రేవంత్‌రెడ్డికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని, సంపూర్ణ ఆరోగ్యాన్ని ఆయనకు భగవంతుడు అందించాలని ఆకాంక్షించారు.

## సర్వీసులతో పర్యాటకంగా అభివృద్ధి చెందే అవకాశం: మంత్రి టీజీ భరత్



2లో

## అదుపుతప్పి ఆరుగురిని ఢీకొట్టిన కారు.. ముగ్గురి మృతి




2లో

# సంపాదకీయం

## మారుతున్న ప్రపంచ దృశ్యంలో మోదీ

వర్తమాన ప్రపంచంలో మహా శక్తిమంతమైన నాయకులు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్. ఈ ఇరువురి నిర్ణయాలు అంతర్జాతీయ వ్యవహారాలను ప్రభావితం చేస్తాయి. ఈ కోవకు చెందిన మరో ఇద్దరు నాయకులు: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు. ఈ నాయకుల మాటలు, చర్యలు వారి వారి దేశాల సరిహద్దులకు ఆవల ఎల్లెడలా మంచిగానో చెడుగానో పర్యవసిస్తాయి. ఇటువంటి శక్తిమంతమైన నాయకుల సరసన తానూ ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రగాఢంగా ఆకాంక్షిస్తున్నారు. ప్రపంచ గమనాన్ని నిర్దేశిస్తున్న అపూర్వ రాజనీతిజ్ఞుడు నరేంద్ర మోదీ అని ఆయన పార్టీ ఇప్పటికే ఘంటాపథంగా చెప్పుతోంది. అయితే యథార్థం భిన్నంగా ఉన్నది. భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణంలో, అమెరికా, చైనా ఆర్థిక వ్యవస్థలతో పోల్చిచే, చిన్నది. తలసరి ఆదాయం విషయంలో రష్యా, ఇజ్రాయెల్‌లతో పోల్చితే భారతీయుల తలసరి ఆదాయం చాలా చాలా తక్కువ. గణాంకాలను చూడండి (తొలి అంకె స్థూల దేశీయోత్పత్తి పరిమాణంబీ రెండో అంకె తలసరి ఆదాయం. అన్ని అంకెలు అమెరికా డాలర్లలో): అమెరికా: 30.51 ట్రిలియన్‌బీ 89,000బీ చైనా: 19.23 ట్రిలియన్, 13,800బీ రష్యా: 2.54 ట్రిలియన్, 17,500బీ ఇజ్రాయెల్: 0.6 ట్రిలియన్, 54,000బీ ఇండియా: 4.19 ట్రిలియన్, 2,900. భారత్ ఆర్థిక వ్యవస్థ కంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ 7 రెట్లు, చైనా ఆర్థిక వ్యవస్థ 4.5 రెట్లు పెద్దవి. భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థే కావచ్చు కానీ మన ప్రస్తుత స్థూల దేశియోత్పత్తి రెట్టింపు కావడానికి పది సంవత్సరాల సమయం పడుతుంది. అప్పటికి అమెరికా, చైనా ఆర్థిక వ్యవస్థల పరిమాణం మరింతగా పెరుగుతుంది.చెప్పవచ్చినదేమిటంటే స్థూల దేశియోత్పత్తిలో భారత్, అమెరికాల మధ్య అంతరం, అలాగే భారత్ చైనాల మధ్య అంతరం మరింతగా పెరుగుతుందేగానీ తగ్గే అవకాశం ఎంతమాత్రం లేదు. రష్యా, ఇజ్రాయెల్‌ల స్థూల దేశీయోత్పత్తి పరిమాణాలు చిన్నవేకానీ భారత్ తలసరి ఆదాయంతో పోలిస్తే రష్యా తలసరి ఆదాయం 6 రెట్లు, ఇజ్రాయెల్ తలసరి ఆదాయం 18 రెట్లు అధికంగా ఉన్నది. ఈ గణాంకాలు అన్నీ భారత్ ప్రస్తుత పాలకులకు మినహా ప్రపంచ నాయకులు అందరికీ తెలుసు సుమా! ప్రపంచ దేశాలు భారత్‌ను గౌరవిస్తున్నాయి, సందేహం లేదు. మనకు లభిస్తున్న గౌరవాదరాలకు కారణాలు ఏమిటి? మన ప్రజాస్వామ్యం, సముజ్వల చరిత్ర, పురాతన సంస్కృతి, ప్రపంచ శాంతి పరిరక్షణలో నిర్వహిస్తున్న పాత్ర, భారతీయ మార్కెట్ పరిమాణం, శక్తి సామర్థ్యాలు, అన్నిటికీ మించి అత్యధిక జనాభా ఉన్న సమాజం. అంతేగానీ ఒక అగ్రరాజ్యమనే భావనతో భారత్‌కు ఈ గౌరవాదరాలు లభించడం లేదు. ఇదొక నిష్ఠుర సత్యం. ఏ దేశమైనా ఇతర దేశాలతో సంబంధాల విషయంలో వాణిజ్యానికి అధిక ప్రాధాన్యమిస్తుంది. ప్రాంతీయంగా సుస్థిర శాంతిని కోరుకుంటుంది. 'మీరు మాకు మిత్ర దేశమైతే, పాకిస్థాన్ పట్ల తప్పకుండా విరోధ భావం చూపాలి' అన్న వైఖరితో భారత్ వ్యవహరిస్తున్నప్పటికీ తమ తమ వాణిజ్య ప్రయోజనాలకు అనుగుణంగా మాత్రమే అన్ని దేశాలు భారత్, పాకిస్థాన్‌లతో సంబంధాలు నెరపుతాయి. ఇది మనం విస్మరించకూడని వాస్తవం. వర్తమాన ప్రపంచంలో పెనుమార్పులు అనూహ్య వేగంతో సంభవిస్తున్నాయి. 2023లో జీ%-20 కూటమి దేశాల శిఖరాగ్ర సదస్సును భారత్ నిర్వహించింది. ఈ శిఖరాగ్ర సదస్సు ఒక వార్షిక కార్యక్రమం. ప్రతి సభ్య దేశమూ వరుసగా ఈ శిఖరాగ్రాన్ని నిర్వహిస్తుంది. మరుసటి సంవత్సరం ఈ సదస్సుకు ఏ సభ్య దేశం ఆతిథేయిగా ఉండాలో ముందటి సంవత్సరం శిఖరాగ్ర సమావేశంలోనే నిర్ణయిస్తారు. 2024లో జీ-20 శిఖరాగ్ర సదస్సును బ్రెజిల్ నిర్వహించింది. నవంబర్ 2025లో దక్షాణాఫ్రికాలో జీ-20 శిఖరాగ్ర సదస్సు జరగనున్నది. 2026 జీ-20 కూటమి దేశాల శిఖరాగ్ర సదస్సు అమెరికాలో జరగనున్నది. ఇంతకూ జీ-20 శిఖరాగ్ర సదస్సును నిర్వహించడమనేది పెద్ద విషయం కాదు. అయితే మన దేశం మాదిరిగా ఏ సభ్య దేశమూ ఆ సదస్సు నిర్వహణ గురించి ఘనంగా ప్రచారం చేసుకోలేదు.

జీ-20 కంటే జీ-8, జీ-7 కూటములు చాలా ముఖ్యమైనవి. ఇప్పుడు కొత్తగా జీ-2 ప్రభవించింది. జిన్‌పింగ్‌తో సమావేశానికి ముందు, తరువాత కూడా చైనా అధినేతకు తనతో సమస్థాయి హోదా సమకూరుస్తూ సమాదరంతో మాట్లాడారు. ట్రంప్ మాటలు డాంబికంగా ఉన్నాయి. జిన్‌పింగ్ మనసులో ఏమున్నదో ఎవరికీ తెలియదు. అంతుచిక్కని స్పందనలు ఆయనవి. బహుళధ్రువ ప్రపంచం గురించి భారత్ ఏమి చెప్పినప్పటికీ ప్రపంచంలో రెండే రెండు అగ్రరాజ్యాలు ఉన్నాయి. రష్యా వాటికి కొంచెం వెనుకగా ఉన్నది. నిన్నటిదాకా 'అమెరికా భద్రతకు పొంచి ఉన్న ముప్పు' ఒక్కసారిగా అంతర్థానమయిపోయింది. అమెరికా, చైనాల మధ్య కొత్త 'స్నేహపూరిత' సంబంధాలతో క్వాడ్ ప్రాధాన్యం కోల్పోనున్నది. వాస్తవాలను మరింత నిశితంగా చూద్దాం: అరుదైన భూ ఖనిజాలు, సోయాబీన్ ఎగుమతులు, దిగుమతుల విషయంలో అమెరికా, చైనాల మధ్య ఒక మినీ వాణిజ్య ఒప్పందం కుదిరింది. టిక్-టాక్ వివాదాన్ని కూడా ఆ రెండు దేశాలు పరిష్కరించుకునే అవకాశమున్నదిబీ అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పదం ఇంకా సంప్రతింపుల దశలోనే ఉన్నది. నెలల తరబడి జరుగుతున్న చర్చలు ఇప్పటికీ ఒక కొలిక్కి రాలేదుబీ అమెరికా, చైనాల మధ్య సుంకాల సమరం జరిగింది (పరస్పరం ప్రతీకార సుంకాలు కూడా విధించుకున్నాయి). అయితే బుసాన్‌లో ట్రంప్, జిన్‌పింగ్‌ల సమావేశమనంతరం సాంకేతికతల బదిలీ, ఎగుమతులపై నియంత్రణలు, ఓడరేవుల చార్జీలతో వివిధ అంశాలపై రెండు దేశాలూ ఒక అంగీకారానికి వచ్చినట్టు కనిపిస్తోంది. పరస్పరం సుంకాలు తగ్గించేందుకు చైనా, అమెరికాలు అంగీకరించాయి. భారత్‌పై విధించిన శిక్షాత్మక సుంకాలను సడలించేందుకు అమెరికా ఇంకా సుముఖంగా లేదుబీ చైనా కంపెనీలపై అమెరికా ఆంక్షలు యథావిధిగా ఉంటాయి. భారతీయ కంపెనీలు రష్యా చమురును కొనుగోలుచేస్తే వాటిపై కూడా ఆంక్షలు కొనసాగుతాయిబీ అమెరికా ప్రస్తుతం చైనా సరుకులకు ఇస్తున్న ప్రథమగణ్య ప్రాధాన్యతను తగ్గిస్తుందిబీ అలాగే భారత్‌కు 2019లో రద్దు చేసిన జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్సెస్ (అభివృద్ధి చెందిన దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను పెంచుకోవడానికి అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి చేసుకునే దిగుమతులపై సుంకాలు తగ్గించడం లేదా తొలగించే విధానం)ను పునరుద్ధరించే అవకాశాలు లేవు అనేది స్పష్టం. ట్రంప్‌తో మోదీ చివరిసారి ఫిబ్రవరి 14, 2025న సమావేశమయ్యారు. దరిమిలా మూడు సందర్భాలలో ట్రంప్-మోదీ సమావేశం జరగవలసి ఉన్నది. తొలుత కెనడాలో జీ-7 శిఖరాగ్ర సదస్సు తరువాత. స్వదేశానికి తిరిగి వెళ్లుతూ 'వాషింగ్టన్‌కు రావాలని మోదీని ట్రంప్ ఆహ్వానించారు.ఈ ఆహ్వానాన్ని మోదీ తిరస్కరించారు. ఇది సరైన నిర్ణయమే. పిదప ఈజిప్ట్‌లో గాజా శాంతి ఒప్పందంపై సంతకాలు చేసే కార్యక్రమం. ఈ సమావేశానికి మోదీ వెళ్లలేదు. ఆ తరువాత గత నెల కౌలాలంపూర్‌లో ఆసియాన్ శిఖరాగ్ర సదస్సు. ఈ సదస్సునుద్దేశించి మోదీ వర్చ్యువల్‌గా ప్రసంగించారు. ఆసియాన్ సదస్సుకు మోదీ స్వయంగా వెళ్లకపోవడం సరికాదని నేను భావిస్తున్నాను. ట్రంప్‌తో ద్వైపాక్షికంగా సమావేశమయ్యేందుకు, అసలు ఆయనతో సంభాషించేందుకు కూడా మోదీ ఆసక్తిచూపడంలేదని, ఉద్దేశపూర్వకంగానే తప్పించుకుంటున్నారని దౌత్యవర్గాలు భావిస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ వ్యవహారంపై ట్రంప్ తన పాత మాటను మరొకసారి పునరుద్ఘాటించాడు. తీవ్రమవుతున్న సైనిక సంఘర్షణలకు స్వస్తి చెప్పేలా భారత్, పాకిస్తాన్‌లను బలవంతం చేయడానికై 'వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోను' అని ఆ రెండు దేశాలను బెదిరించానని, యుద్ధం నాలుగో రోజున నిలిచి పోయిందని ట్రంప్ వెల్లడించాడు. ఆయన ఇలా ప్రకటించడం ఇది ఎన్నోసారో మీకు గుర్తుందా? ట్రంప్ మాటను బహిరంగంగా గానీ, పార్లమెంటులో గానీ నరేంద్ర మోదీ నిరాకరించనే లేదు. చైనా సైనిక దళాలు భారత భూభాగాలలోకి చొచ్చుకువచ్చి తిష్ఠ వేశాయని, ఇది దురాక్రమణ మినహా మరేమీ కాదని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు ఆయన మొహాన మోదీ చెప్పనే లేదు కదా. ట్రంప్, జిన్‌పింగ్‌ల మధ్య వెల్లివిరిసిన కొత్త స్నేహ సరసత జపాన్, ఆస్ట్రేలియా, తైవాన్‌తో పాటు భారత్‌కూ సమస్యలు సృష్టిస్తోంది. భారత్‌కు ఇప్పుడు దక్షిణాసియాలో ఒక్క మిత్ర దేశమూ లేదు. పశ్చిమాసియా దేశాలు సమష్టిగా కొత్త సర్దుబాట్లు చేసుకుంటున్నాయి. అంతేకాదు, భారత్‌ను పట్టించుకోకుండా ఇజ్రాయెల్‌తో కొత్త స్నేహ వారధులు నిర్మించుకుంటున్నాయి. రాజనీతిలో మన పురాతన ఆచార్యుడు ఇటువంటి క్లిష్ట పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని చెప్పాడు? చుట్టుముట్టిన ఇబ్బందులను నమ్రతతో ఆకళింపు చేసుకుని విజ్ఞతాయుతమైన నిర్ణయాలు తీసుకోవాలని కాదూ? నరేంద్ర మోదీగారూ, ప్రస్తుతం మీరు అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై తప్పక పునరాలోచన చేయాలి. మౌలిక మార్పులతో కొత్త వైదేశిక నీతికి రూపకల్పన చేయాలి.

# కుప్పం అభివృద్ధికి కొత్త దిశ

మొదటి పేజీ తరువాయి

**పెట్టుబడులు, ఉపాధి:**
ఒకే రోజు ఏడు సంస్థలకు శంకుస్థాపన చేసుకున్నామని, ఈ కంపెనీల రాకతో ఈ ప్రాంత ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,330 మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా, మొబైల్ భాగాల తయారీలో ప్రసిద్ధి చెందిన హిందాల్కో సంస్థ రూ.586 కోట్లు, సమీకృత డెయిరీ ప్లాంటు కోసం శ్రీజా డైరీ రూ.290 కోట్లు, డెయిరీ ప్రోటీన్ తయారీ సంస్థ ఏస్ ఇంటర్నేషనల్ రూ.525 కోట్లు, వంట నూనెల తయారీకి ఎస్‌వీఎఫ్ సోయా రూ.373 కోట్లు, జ్యూస్, జాం యూనిట్‌కు మదర్ డైరీ రూ.260 కోట్లు, ఎలక్ట్రిక్ వాహనాల కేంద్రానికి ఈ%-%రాయ్స్ ఈవీ రూ.200 కోట్లు పెట్టుబడి పెడుతున్నాయని వివరించారు.

**మహిళా శక్తికి ప్రాధాన్యం**
డ్వాక్రా వ్యవస్థను ప్రారంభించామని, ఇప్పుడు ఆ వ్యవస్థ పెద్ద ఎత్తున ఆర్థిక కార్యాకలాపాలు నిర్వహించగలుగుతోందని తెలిపారు. ఏఎల్‌ఈఏపీ మహిళా పార్క్ ద్వారా స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళా పారిశ్రామికవేత్తలకు ఉపయోగపడేలా రూ.27 కోట్లతో పార్కు అభివృద్ధి చేస్తోందని, దీని ద్వారా 4,000 మంది మహిళలకు ఉపాధి, శిక్షణ లభిస్తుందని తెలిపారు. ఈ ఏడాదిలో డ్వాక్రా, మెప్మా సంఘాల నుంచి లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

**భవిష్యత్తు లక్ష్యాలు**
పబ్లిక్ పాలసీలతో చరిత్రను తిరగరాయవచ్చని, "వన్ ఫ్యామ్లీ-వన్ ఎంటర్‌ప్రెన్యూయర్, వన్ ఫ్యామ్లీ-వన్ ఏఐ నిపుణుడు" అనే పాలసీలు చరిత్రను తిరగరాస్తాయని తెలిపారు. కుప్పం నియోజకవర్గాన్ని 100 శాతం సోలార్ పవర్ వినియోగించుకునే నియోజకవర్గంగా చేయాలనుకుంటున్నామని తెలిపారు. మౌళిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, కుప్పానికి జాతీయ రహదారులు, రైల్వే అనుసంధానం ఉందని, ఎయిర్ కనెక్టివిటీ పెంచేలా చూస్తున్నామని తెలిపారు.

**మరిన్ని పెట్టుబడులు**
త్వరలో మరో 8 పరిశ్రమలు రూ.6,339 కోట్ల పెట్టుబడితో కుప్పానికి రానున్నాయని, దీంతో 43 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కుప్పం బ్యాటరీ టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, ఫుడ్ లాజిస్టిక్స్, ఫుట్ వేర్, ఇన్నోవేషన్ హబ్‌గా రూపుదిద్దుకోనుందని తెలిపారు. 700 కిలోమీటర్లకు పైగా దూరం నుంచి హంద్రీ-నీవా ద్వారా నీళ్లు తెచ్చి కుప్పానికి కరవును దూరం చేశామని, తాగు, సాగు నీరు, పరిశ్రమలకు అవసరమైన నీరు పుష్కలంగా లభించనుందని ముఖ్యమంత్రి తెలిపారు.

# కళ్యాణదుర్గంలో భక్త కనకదాస జయంతి ఉత్సవాలు

మొదటి పేజీ తరువాయి

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో సామాజిక తత్వవేత్త, స్వరకర్త, కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాస 538వ జయంతి రాష్ట్ర స్థాయి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**విగ్రహావిష్కరణ, ర్యాలీ:**
కళ్యాణదుర్గం పట్టణం, హిందూపురం రోడ్డు, బైపాస్ సర్కిల్‌లో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నేతృత్వంలో ఏర్పాటు చేసిన 9 అడుగుల భక్త కనకదాస కాంస్య విగ్రహాన్ని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించారు. బైపాస్ సర్కిల్‌కు భక్త కనకదాస సర్కిల్‌గా నామకరణం చేశారు. అంతకుముందు బైపాస్ సర్కిల్‌కు వేలాది మంది మహిళలు, స్థానిక ప్రజలతో కలిసి మంత్రి లోకేష్ భారీ ర్యాలీగా వెళ్లారు. భక్త కనకదాస వేడుకల్లో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

**పాల్గొన్నవారు:**
ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, ఎస్.సవిత, ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీ నారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకట శివుడు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, కందికుంట వెంకట ప్రసాద్, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ద

# ప్రజల దృష్టి మళ్లించేందుకే రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం: కిషన్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

"ప్రజల దృష్టి మళ్లించేందుకు నాపై, భాజపాపై రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితి, భాజపా కలిసిపోయాయని తప్పుడు ప్రచారం చేశారు. గతంలోనూ ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి ఇలానే చేశారు. నాపై వ్యక్తిగత విమర్శలకు దిగినా.. నేను భయపడను. తెలంగాణ అభివృద్ధి విషయంలో రేవంత్ సర్టిఫికెట్ నాకు అవసరం లేదు. ఈ రాష్ట్ర అభివృద్ధికి భాజపా ఏం చేసిందో ప్రజలకు తెలుసు.
ఆ రెండు పార్టీల మాదిరి భాజపా అవినీతి, కుటుంబ పార్టీ కాదు. ఇచ్చిన హామీలు అమలు చేయడమే భాజపాకు తెలుసు. మా పాలనపై చిన్న అవినీతి ఆరోపణ కూడా రాలేదు. ఫేక్ వీడియోలతో మా పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ అభివృద్ధిపై నా వివరణ వినే ధైర్యం కేసీఆర్, రేవంత్‌రెడ్డికి ఉందా? కాంగ్రెస్ హైకమాండ్‌కు భయపడి రేవంత్‌రెడ్డి.. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదు. సీఎం రేవంత్ రెడ్డిది ఫెయిల్యూర్ ప్రభుత్వం" అని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

# కొలికపూడి, కేశినేని వివాదం.. చంద్రబాబు చేతికి క్రమశిక్షణ కమిటీ నివేదిక



అమరావతి: ఎన్టీఆర్ జిల్లా తిరువూరు తెదేపా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని వ్యవహారంపై రూపొందించిన నివేదికను క్రమశిక్షణ కమిటీ, ఆ పార్టీ అధినేత చంద్రబాబుకు అందజేసింది. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో క్రమశిక్షణ కమిటీ శనివారం భేటీ అయ్యింది. కమిటీ సభ్యులు కొనకళ్ల నారాయణ, వర్ల రామయ్య, పంచుమర్తి అనురాధ తదితరులు సమావేశమయ్యారు. తిరువూరు వివాదంపై ఇద్దరు నేతలతో విడివిడిగా మాట్లాడిన కమిటీ.. వారి నుంచి వివరణ తీసుకుంది. నేతలు ఇచ్చిన వివరణతో పాటు స్థానిక పరిస్థితులపై రూపొందించిన నివేదికను క్రమశిక్షణ కమిటీ.. చంద్రబాబుకు అందజేసింది. నివేదికను అధ్యయనం చేసి చంద్రబాబు ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

# మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్

మొదటి పేజీ తరువాయి

కొన్నిరోజుల క్రితం బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి రాహుల్ చేపలు పట్టేందుకు వెళ్లారు. అప్పుడు ఆయన వెంట మాజీ మంత్రి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు, విపక్ష కూటమి డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సాహ్నీ కూడా ఉన్నారు. చేపలు పట్టేందుకుగానూ సాహ్నీ నీళ్లలోకి దిగి వలవేశారు. కాసేపటికి రాహుల్ గాంధీ సైతం నీళ్లలో దూకారు. మత్స్యకారులతో కలిసి చేపలు పట్టారు. ఈత కొట్టారు. ఆ సందర్భంగా జాలర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వేట నిషేధిత కాలంలో మత్స్యకారుల కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం, బీమా సదుపాయం, చేపల మార్కెట్‌ల ఏర్పాటు, మత్స్య సంపద కోసం జలవనరుల పునరుద్ధరణ వంటి హామీలు ఇచ్చారని కాంగ్రెస్ వెల్లడించింది.

**ఓట్లు లాగేందుకు రూ.10వేల లంచం: ప్రియాంక**
రూ.10వేలు ఇచ్చి, ఓట్లు కొల్లగొట్టొచ్చని భాజపా భావిస్తోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకాగాంధీ విమర్శించారు. కతిహార్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడారు (%రాంంవఎఎశ్రీఎ జుశ్రీవవ్లీఱశీఅం%). "ఒకప్పుడు మహాత్మాగాంధీ చేసిన పోరాటమే కాంగ్రెస్ చేస్తోంది. ప్రధాని మోదీ ప్రభుత్వ రంగ సంస్థలు అన్నింటిని తన ఇద్దరు కార్పొరేట్ స్నేహితులకే అప్పగిస్తున్నారు. ఆయన కట్టా (నాటు తుపాకీ) వంటి పదాలను ఉపయోగించి, ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు" అంటూ దుయ్యబట్టారు. ఎన్నికల వేళ బిహార్ ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లోకి డబ్బు జమ చేయడం దాని ఉద్దేశం. మహిళా సాధికారత, స్వయం ఉపాధి కల్పించే దిశగా రూ.7,500 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించారు.

# 'పేపర్‌లో మధ్యాహ్న భోజనమా'..!

మొదటి పేజీ తరువాయి

మధ్యప్రదేశ్‌లో కొంతమంది చిన్నారులకు న్యూస్‌పేపర్‌లో మధ్యాహ్న భోజనం వడ్డించినట్లు కనిపిస్తున్న దృశ్యాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. ఇది చూసి తన హృదయం తల్లడిల్లిందన్నారు. ఇంత దయనీయ స్థితిలో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు.
"మధ్యప్రదేశ్‌లో కొంతమంది చిన్నారులకు మధ్యాహ్న భోజనాన్ని న్యూస్‌పేపర్‌లో వడ్డిస్తున్నట్లు తెలుసుకుని నా హృదయం ముక్కలైంది. ఈ పిల్లలపైనే మన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది. కానీ, వారికి కనీస గౌరవం దక్కడం లేదు. అక్కడ అభివృద్ధి అంతా భ్రమే. వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకొని అధికారంలోకి వస్తున్నారు. ఇటువంటి దుర్భర స్థితిలో పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలి" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.
శ్యోపుర్ జిల్లాలోని ఓ పాఠశాలలో ఈ వీడియో తీసినట్లు సమాచారం. ఈ వ్యవహారం కాస్త నెట్టింట వైరల్‌గా మారడంతో.. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌పై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలుస్తోంది. స్వయం సహాయక సిబ్బంది సేవలను నిలిపివేశారు. నెటిజన్లు దీన్ని ఖండించారు. మధ్యాహ్న భోజనం అనేది పిల్లల హక్కు అని పేర్కొన్నారు. పోషకాహారం పేరిట అనారోగ్యాన్ని వడ్డిస్తున్నారంటూ విమర్శించారు.

# అవును.. లాలూ తరహాలో కుంభకోణాలు చేయలేరు:

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌లు 'సీమాంచల్'ను చొరబాటుదారుల అడ్డాగా మార్చేందుకు కంకణం కట్టుకున్నారని కేంద్ర మంత్రి అమిత్ షా ఆరోపించారు. పూర్ణియాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ.. ప్రతి అక్రమ వలసదారుడిని గుర్తించి దేశం నుంచి బహిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా తేజస్వీ ఇటీవల చేసిన వ్యాఖ్యలకు బదులిస్తూ.. ఏడు జన్మలెత్తినా లాలూ మాదిరిగా మోదీ కుంభకోణాలు చేయలేరని చురకలంటించారు."బిహార్‌లో 160 స్థానాల్లో విజయం సాధించి ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే సగం రాష్ట్రం కాంగ్రెస్-ఆర్జేడీ కూటమికి తలుపులు మూసివేసింది. రాహుల్, తేజస్వీలు కలిసి సీమాంచల్ ప్రాంతాన్ని చొరబాటుదారుల అడ్డాగా మార్చేందుకు కంకణం కట్టుకున్నారు. ప్రతి చొరబాటుదారుడిని గుర్తించి, ఎన్నికల జాబితా నుంచి వారి పేర్లను తొలగిస్తాం. వారి దేశానికి పంపిస్తాం" అని అమిత్ షా పేర్కొన్నారు. రైల్వేలో లాలూ ప్రసాద్ యాదవ్ తీసుకొచ్చిన లాభాలను ప్రధాని మోదీ ఏడు జన్మలెత్తినా తీసుకురాలేరంటూ ఇటీవల తేజస్వీ యాదవ్ చేసిన విమర్శలకు గట్టిగా బదులిచ్చారు. ఏడు జన్మలెత్తినా లాలూ మాదిరిగా మోదీ కుంభకోణాలు చేయలేరంటూ ధ్వజమెత్తారు.

**'ఓటు చోరీ' ఆరోపణలు నిరాధారం..**
రాష్ట్రంలో ఓట్ల చోరీ జరిగిందంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేస్తున్న వ్యాఖ్యలు నిరాధారమైనవని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉద్ఘాటించారు. వాటికి సంబంధించి ఏమైనా ఆధారాలు ఉంటే ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలని సూచించారు. రోహ్‌తాస్‌లో ఎన్నికల ప్రచార సభలో రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ పార్టీ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, అందుకే ఆ పార్టీ నేత అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కులం, మతం పేరుతో కాంగ్రెస్ పార్టీ విభజన రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. సాయుధ బలగాలను రాజకీయాల్లోకి లాగొద్దని ఈ సందర్భంగా రాహుల్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

# సర్వీసులతో పర్యాటకంగా అభివృద్ధి చెందే అవకాశం: మంత్రి టీజీ భరత్

మొదటి పేజీ తరువాయి

కర్నూలు: రాష్ట్రంలో విస్తృతంగా బస్సు సర్వీసులు పెంచడం వల్ల పర్యాటకంగా అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందని ఏపీ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నుంచి విశాఖకు నూతనంగా 3 ఏసీ బస్సు సర్వీసులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల బస్సు ప్రమాదాలు జరగడం ఎంతో బాధాకరమన్నారు. ఆటోమేటిక్ స్ప్రింక్లర్ సిస్టమ్ బస్సులో ఉంటే ఇంత మంది ప్రాణాలు పోయేవి కాదన్నారు. బస్సుల్లో భద్రత ప్రమాణాలపై ప్రధాని మోదీకి లేఖ రాసినట్లు తెలిపారు. త్వరలోనే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి చర్చిస్తానన్నారు.

# అదుపుతప్పి ఆరుగురిని ఢీకొట్టిన కారు.. ముగ్గురి మృతి

మొదటి పేజీ తరువాయి

కిర్లంపూడి: కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సోమవరం వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది (%జతీఱఎవ చీవషం%). ఓ కారు టైరు పేలడంతో.. అదుపుతప్పి ఆరుగురి పైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను సోమవరానికి చెందిన కొండబాబు(30), ఆనందరావు(60), ఏలేశ్వరానికి చెందిన రాజు(60)గా గుర్తించారు. బస్సు షెల్టర్‌లో ప్రయాణికులు ఉండగా ఆరుగురిపైకి ఈ కారు దూసుకెళ్లింది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘటనాస్థలికి హుటాహుటిన వెళ్లి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# అభ్యంతరకర వ్యాఖ్యలు.. మాజీ మంత్రి అప్పలరాజుకు పోలీసుల ప్రశ్నలు

కాశీబుగ్గ: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో మాజీ మంత్రి, వైకాపా నేత సీదిరి అప్పలరాజును పోలీసులు విచారిస్తున్నారు. గతేడాది ప్రభుత్వంపై ఆయన సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో కేసు నమోదు చేసిన పోలీసులు... ఇవాళ ఉదయం పలాసలోని ఆయన నివాసానికి వెళ్లి నోటీసులు అందజేశారు. శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు అప్పలరాజు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌కు చేరుకోగా.. అప్పటి నుంచి ఆయన్ను పోలీసులు విచారిస్తున్నారు.

తెలుగు-వెలుగు

ఆదివారం నవంబర్ 09 2025

# ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మ దినం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం కూకట్ పల్లి నియోజకవర్గం భరత్ నగర్ కాలనీ లో శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి పళ్ళ పంపిణీ చేసిన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అద్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి. కార్యక్రమం లో భరత్ నగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మామిల్ల వెంకటేశ్ యాదవ్, అనిల్ జనరల్ సెక్రెటరీ మధు ఎక్జిక్యూటివ్ మెంబెర్ వెంకటేష్ నరేష్ కుమార్ లు పాల్గొన్నారు.

## కూకట్పల్లిలో పలు వివాహా వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి పరిసర ప్రాంతాలలో శనివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. వేముల వారి వివాహ వేడుకలో వధువు రచన, వరుడు పవన్ కుమార్ ల వివాహ వేడుక కూకట్ పల్లీ నైనా కన్వెన్షన్ లో జరిగింది. వేముల రామారావు ఆహ్వానం మేరకు వడ్డేపల్లి రాజేశ్వర రావు గురుస్వామి ఈ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అభినందించి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆశీర్వదించారు.


## మహా నారాయణ సేవ అన్న సమారాధన కార్యక్రమం...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఆల్విన్ కాలనీ డివిజన్ లోని తులసివనం వద్ద సత్య సాయి బాబా వారి శత జయంతి మహోత్సవాల సందర్భంగా సత్య సాయి సేవా సంస్థల, మేడ్చల్ జిల్లా భాగ్యనగర్ సమితి వారు నిర్వహించిన మహా నారాయణ సేవా అన్న సమారాధన కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సత్య సాయిబాబా సమితి నాయకులు కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాచుపల్లి కేజిఆర్ కన్వెన్షన్ లో పెళ్లి వేడుకలకు హాజరైన వడ్డేపల్లి రాజేశ్వరరావు..



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
నాయకులు కొండల్ రెడ్డి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి బాచుపల్లి లోని కె.జి.ఆర్ కన్వెన్షన్ లో జరిగిన వధువు శ్రేయ రెడ్డి వరుడు వాసుదేవ్ రిజ్వాని ల వివాహ వేడుక లో పాల్గొని నూతన వధూవరులను అభినందించి జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను ఎదుర్కొని ఆదర్శవంతమైన దంపతులుగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు.

## భారతీయ యువసేవ సంఘం కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన మద్దిశెట్టిని, అభినందించిన కార్యకర్తలు.

**తెలుగు వెలుగు భద్రాది కొత్తగూడెం జిల్లా నవంబర్ 8**
భారతీయ యువసేవ సంఘం కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన మద్దిశెట్టి సామేలు ని, ఖమ్మం జిల్లా బోనకల్ మండలం మరియు వరంగల్ జిల్లా మైబాద్ ప్రాంతాలకు చెందిన కొంతమంది కార్యకర్తలు ఈరోజు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బోనకల్ మండలానికి చెందిన జిడుగు వెంకటేశ్వర్లు గరిడేపల్లి రవి రాజులపాటి ఐలయ్య పొనకా రామదాసు ఓరుగంటి రమేష్ తదితరులు మద్దిశెట్టి ని శాలువాతో ఘనంగా సత్కరించారు.అదే విధంగా వరంగల్ జిల్లా మైబాద్ ప్రాంతం నుండి వచ్చిన కార్యకర్తలు మాట్లాడుతూ, నర్సంపేటలో గిరిజన శివశక్తుల పూజారుల సమస్యలపై నిర్వహిస్తున్న సదస్సుకు మద్దిశెట్టి ని ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.



# తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న పాలనాదక్షుడు, పేదల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలిస్తున్న ప్రజానాయకుడు సీఎం రేవంత్ రెడ్డి...

– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధైర్యం, ప్రజల పట్ల ప్రేమ తెలంగాణకు కొత్త ఊపునిచ్చిందనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలతో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన అందిస్తున్న పాలమూరు పులి బిడ్డ అని కొనియాడారు. జనహృదయ నేత భవిష్యత్తు తరాలకు ఆశాకిరణం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్బంగా ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్ వెంచర్ 3 లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగంలు హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ సారధిగా సమర్ధవంతంగా పని చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి చూపిస్తున్న మార్గం యువతకు స్పూర్తి, ప్రజలకు ఆశ అన్నారు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలతో పాటు, మీ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజాపాలనలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా, ప్రతి ఇంటా వెలుగులు నింపి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత పని చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, తెలంగాణను సుభిక్షం వైపు నడిపించే శక్తిని ఇవ్వాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు, అరుణ గారపాటి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మీ, రాజ్, జై సూర్య, నరసింహా యాదవ్, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, అనూష, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, రజిత, జోజమ్మ, విజయలక్ష్మి, లావణ్య, అనిత, కృష్ణవేణి, సాయి భారతి, అహ్మద్, సోను, శేఖర్ యాదవ్, పల్లపు వేణు, సుధీర్, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూకట్పల్లి బిజెపి కార్యాలయం వద్ద వందేమాతరం గీతాలాపన...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
స్వదేశీ ఉద్యమంలో వందేమాతరం ప్రముఖ నినాదంగా మారింది, స్వాతంత్ర్య పోరాటంలో ఈగీతం పాత్రను దృష్టిలో ఉంచుకొని, జాతీయ గీతం వందేమాతరం స్వరపరిచి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు అక్టోబర్ 1' వ తేదీ నుంచి దేశం నలుమూల సామూహిక వందేమాతరం గీతాలాపన చేస్తున్న నేపథ్యంలో కూకట్ పల్లీ నియోజకవర్గం బీజేపీ శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం కూకట్ పల్లీ బీజేపీ కార్యాలయ ప్రాంగణం లో జాతీయ గీతాలపన చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి వందేమాతరం జాతీయ సామూహిక కార్యక్రమంలో పాల్గొని గీతాలపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య సమరయోధులలో దేశభక్తిని రగిలించిన ప్రేరణామూర్తి అని పేర్కొన్నారు. ఈ గీతం ద్వారా స్వదేశీ ఉద్యమం ఉత్సాహభరితంగా సాగిందని, తల్లిదేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్యం అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు,అర్కనపల్లి సూర్యారావు, కన్వీనర్ శ్రీకర్ రావు,మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ , కూకట్పల్లి నియోజకవర్గం బిజెపి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ముసుగులో ఎర్ర మట్టి దోపిడీ – ఏజెన్సీలో అధికారులే మాఫియాకు సహకారం!



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట మండలం కేశప్ప గూడెం గ్రామం నుండి అశ్వారావుపేట కు అక్రమంగా ఎర్ర మట్టి తోలకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ప్రత్యేకించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేరును అడ్డుపెట్టుకుని ఏజెన్సీ ప్రాంతంలోని పోడు భూముల నుంచి ఈ మట్టిని తరలిస్తున్నారు. ?ప్రతిరోజు తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే ఈ అక్రమ రవాణా ప్రారంభమవుతుంది. ఈ మట్టిని అశ్వారావుపేట పట్టణానికి భారీ స్థాయిలో తరలిస్తూ మట్టి మాఫియా సొమ్ము చేసుకుంటోంది. ?ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం అమల్లో ఉన్నప్పటికీ ఆ చట్టాలను ఉల్లంఘిస్తూ పోడు రైతుల నుంచి మట్టిని సేకరిస్తున్నారు. పోడు రైతులు కూడా నిస్సహాయ స్థితిలో, ఒక ట్రిప్పు ఎర్రమట్టిని కేవలం రూ. 100 నుంచి రూ. 150 వంటి అతి తక్కువ ధరకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ?ఈ అక్రమ కార్యకలాపాలకు కొందరు ఫారెస్ట్ అధికారులు మట్టి మాఫియాతో కుమ్మక్కై సహకరిస్తున్నారనే తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల కోసం పర్మిషన్ ఇస్తున్నాం మీకు ఏమీ కాదు అమ్ముకోండి అంటూ ఆ అధికారులు పోడు రైతులకు అభయం ఇస్తున్నట్లు తెలుస్తోంది. ?మరికొందరు ఫారెస్ట్ అధికారులు మరింత ధైర్యంగా పర్మిషన్ ఇవ్వాలన్నా మేమే ఆపాలి అన్నా మేమే అంటూ స్థానిక రైతులకు చెబుతున్నట్లు సమాచారం. దీనిని బట్టి ప్రభుత్వ పథకాల పేరుతో పోడు భూముల్లోని వనరులను దోచుకోవడానికి అధికారులే పరోక్షంగా సహకరిస్తున్నారని స్పష్టమవుతోంది. 1/70 చట్టం అమల్లో ఉన్న ఈ ప్రాంతంలో, పోడు భూముల నుంచి అక్రమ మట్టి తరలింపుపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి విచారణ జరపాల్సిన అవసరం ఉంది.

## హృదయాలను జ్ఞాపకాలతో నింపుకొనే ఆత్మీయ కలయిక, మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించే వేడుక...మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కళ్యాణ్ నగర్ వెంచర్ 3 లో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వివేకానంద ఉద్యానవనం లో మల్లాడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన బ్రాహ్మణ కార్తీక వనసమారాధన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మాజీ కేంద్ర మంత్రివర్యులు డా. సముద్రాల వేణుగోపాల చారి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ కార్తీక మాసంలో నిర్వహించే ఆత్మీయ భోజనాలతో అందరిలో ఐక్యత పెంపొందుదని, కార్తీక వనసమారాధనలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఆధాత్మిక చింతనతో పాటు ఆనందం, ఆరోగ్య సందేశం కార్తీక వనసమారాధనలు మనకు అందిస్తాయని అన్నారు. బ్రాహ్మణ కులస్తులు విద్య, రాజకీయ, ఆర్ధిక వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో తులసి శ్రీనివాస్, ఎంవీఎస్. కైలాష్ నాథ్, ఎం.వి. రజిని, పి. వీణ, పి. జయసూర్య, పి. పార్వతి, కె. శంకరనారాయణ, కె. సుధాకర్, ఎం.శాంతి ప్రియా, ఎన్. రామకృష్ణ, ఎన్. లీలా, బ్రాహ్మణ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల లో కేక్ కట్ చేసిన గుత్తా అమిత్ రెడ్డి మరియు డా. సత్యం శ్రీరంగం

**తెలుగు వెలుగు**
“ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న పాలనాదక్షుడు, పేదల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలిస్తున్న ప్రజానాయకుడు సీఎం రేవంత్ రెడ్డి – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.” “ మీ నాయకత్వం, ధైర్యం, ప్రజల పట్ల ప్రేమ తెలంగాణకు కొత్త ఊపునిచ్చింది – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.” “ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలతో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన అందిస్తున్న పాలమూరు పులి బిడ్డ – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.” జనహృదయ నేత భవిష్యత్తు తరాలకు ఆశాకిరణం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్బంగా ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్ వెంచర్ 3 లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరై కేక్ కట్ చేసిన గుత్తా అమిత్ రెడ్డి చైర్మన్ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ సారధిగా సమర్ధవంతంగా పని చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మీరు చూపిస్తున్న మార్గం యువతకు స్పూర్తి, ప్రజలకు ఆశ. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలతో పాటు, మీ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజాపాలనలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా, ప్రతి ఇంటా వెలుగులు నింపి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత పని చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, తెలంగాణను సుభిక్షం వైపు నడిపించే శక్తిని ఇవ్వాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు, అరుణ గారపాటి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మీ, రాజ్, జై సూర్య, నరసింహా యాదవ్, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, అనూష, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, రజిత, జోజమ్మ, విజయలక్ష్మి, లావణ్య, అనిత, కృష్ణవేణి, సాయి భారతి, అహ్మద్, సోను, శేఖర్ యాదవ్, పల్లపు వేణు, సుధీర్, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలుగు-వెలుగు
ఆదివారం నవంబర్ 09 2025

# సామాన్య ప్రజల భద్రత పట్టింపు లేని భద్రతాధికారులు

**తమ నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు చేస్తున్న సంబంధిత శాఖ అధికారులు ఎందరో ఉన్న ఒకరికి కూడా పట్టింపు లేదు. కనీస భద్రత ప్రమాణాలు పాటించని దుకాణములు సంస్థలు పర్మిషన్ల కాగితాలకే పరిమితం అవుతున్న నిబంధనలు**

**నిత్యం వేల మంది సందర్శించే వ్యాపార సంస్థల వద్ద ఏ దైనా జరిగితే ఎవరు బాధ్యులు**

జహీరాబాద్ ప్రతినిధి తెలుగు వెలుగు నవంబర్ 8

జహీరాబాద్ పట్టణంలో రోజురోజుకు చిన్నచిన్న వ్యాపార సంస్థలు పెద్ద ఎత్తున విస్తరించడంతో జహీరాబాద్ వ్యాపార సంస్థలు ఉన్నాయి ఆ వ్యాపార సంస్థలలో ప్రజా సంక్షేమం కోసం ప్రజా శ్రేయస్సు కోసం పాటించాల్సిన ఎలాంటి నిబంధనలను కూడా పాటించకుండా వ్యాపార సంస్థలు నడిపిస్తున్నారు. ముఖ్యంగా పెట్రోల్ పంపులు పెద్దపెద్ద షాపింగ్ మాల్స్ తినుబండారాలను తయారు చేసే మిఠాయి షాపులు హోటల్లు లాడ్జిలు మొదలగు సంస్థల వద్ద ఏవైనా ప్రమాదాలు జరిగితే నివారించడానికి ఎలాంటి భద్రతపరమైన వస్తువులు లేకుండానే సంస్థలు నిర్వహిస్తున్నారు వీటన్నింటినీ




చూస్తూ మామూళ్ల మత్తులో నిశ్శబ్దంగా ఉంటున్న అగ్నిమాపక శాఖ కొన్ని పెట్రోల్ పంపులు వద్ద పెట్రోల్ పంపు నిర్వహించడానికి కావలసిన నిబంధనలు ఏవి పాటించకుండా ఉన్నప్పటికీ అగ్నిమాపక సిబ్బంది వారికి అనుమతులు ఇచ్చి వారి వద్ద ఎలాంటి నిబంధనలు లేకపోయినా కూడా ప్రతి సంవత్సరం వారి యొక్క లైసెన్సులు రెన్యువల్ చేస్తున్నారు ముఖ్యంగా పెద్దపెద్ద షాపింగ్ మాల్స్ నిర్మాణం చేస్తే దానికి నాలుగు దిక్కుల ఫైర్ ఇంజన్ కూడా తిరగాల్సిన నిబంధనలు ఉన్నాయి అయినప్పటికీ నీ ఏ ఒక్క ఫీట్ స్థలం లేకపోయినా అనుమతులు ఇస్తానన్నారు. వీరి అనుమతులతో మున్సిపల్ వాళ్లు కూడా భవనం నిర్మించడానికి అనుమతిస్తున్నారు భవనం నిర్మించడానికి అదేవిధంగా తినుబండారాలను విక్రయించే మిఠాయి షాపులు చిన్న చిన్న షాపులను అద్దెకు తీసుకొని అందులో పెద్ద ఎత్తున గ్యాస్ పోయిల మీద తినుబండారాలను తయారు చేస్తున్న క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే అక్కడికి వెళ్ళిన ప్రజలకు పెద్ద ఎత్తున నష్టం సంభవించే పరిస్థితి ఉన్నప్పటికీని కూడా అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరం సూచనీయం అదేవిధంగా అనేక ప్రైవేట్ ప్రైవేట్ పాఠశాలల వద్ద కూడా వాళ్ళ ఇష్టం వచ్చినట్లు నిర్మాణాలు చేపడతావున్నారు

## వీధికుక్కల సంరక్షణపై అధికారుల తర్జన భర్జన

తెలుగు వెలుగునవంబర్ 8.



వీధికుక్కల కేసులో %సుప్రీం% ప్రభుత్వాలకు నిన్న ఆదేశాలిచ్చిన సంగతి తెలిసిందే. వీటి అమలుకు తగిన ఇన్ఫ్రాస్ట్రక్చర్, వనరుల లేమితో అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. స్కూళ్లు, బస్, రైల్వే స్టేషన్లలోకి కుక్కలు రాకుండా ఫెన్సింగ్, %చీ%పైకి మూగజీవాలు రాకుండా ఏర్పాట్లు ఎలా చేయాలోనని మథనపడుతున్నారు. కుక్కల్ని సంరక్షణ కేంద్రాల్లో ఉంచాలని %సుప్రీం% ఆదేశించింది. అమలుపై అఫిడవిట్లు వేయాలని, లేకుంటే చర్యలుంటాయని హెచ్చరించింది.

## వందేమాతరానికి 150 సంవత్సరాలు అక్షర భారతి లో సామూహిక ఆలాపన

ఝరాసంగం ప్రతినిధి తెలుగు వెలుగు నవంబర్ 7




స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన 'వందేమాతరం' గేయానికి నేటితో 150 ఏళ్లు. ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందిజాతీయ గీతం మన ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని అన్నారు. సాధించలేని సంకల్పం ఏదీ లేదు.అలాగే ఉదయం 9.50 గంటలకు దేశంలోని అన్ని వర్గాల పౌరులు పలు బహిరంగ ప్రదేశాల్లో సామూహికంగా "వందేమాతరం" పూర్తి గేయాన్ని ఆలపించే కార్యక్రమం జరగనుంది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం ఈ 2025 సంవత్సరాన్ని 150 ఏళ్ల "వందే మాతరం"గా పరిగణించింది.

## పేకాట రాయులు అరెస్ట్:

తెలుగు వెలుగునవంబర్ 8.



జహీరాబాద్ పట్టణ పోలీసులు శనివారం నాడు చిన్న హైదరాబాద్ గ్రామా శివారులోని పేకాట స్థావరంపై దాడి చేసి 11 మంది వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 40,150/- నగదు,4 మోటార్ సైకిల్ ను , 14 సెల్ ఫోన్స్ ను మరియు 52 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు, చిన్న హైదరాబాద్ గ్రామా శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు తెలిసింది. దీంతో జహీరాబాద్ టౌన్ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. వినయ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి దాడి చేశారు. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట రిత్య చర్య తిసుకుంటారని ఎస్ ఐ వినయ్ కుమార్ తెలిపారు.

## వేగంగా వెళ్లడం కాదు క్షేమంగా వెళ్లడం ముఖ్యం

ఝరాసంగం ప్రతినిధి తెలుగు వెలుగు నవంబర్ 8



సమాజంలో ఎంతో సంతోషంగా ఆనందంగా బ్రతకాలి ఎంతో గౌరవంగా బతకాలి అనే ఆశ ఒకవైపు ఉన్నత స్థానంలో ఉండాలని మరోకవైపు ఇవన్నీ కలిపి కొత్తగా జీవితాన్ని ప్రారంభించాలని ఆశ ఇవన్నీ లోకంలో అనుభవించక ముందే ప్రాణాలను, లోకాన్ని విడిచిపెట్టడం ఎంతో బాధాకరం, ఒకసారి ఆలోచించుకోవాలి. మనం చేయవలసిన పని ఒకటే ప్రతి ఒక్కరికి తెలుసుకోవలసినది ఏంటంటే మన ప్రాణాలను మన చేతులారా నాశనం చేసుకోవడం ఎంత మూర?త్వము అదేంటంటే అతివేగం ప్రమాదకరం ఇంటి నుంచి వెళ్లిన తర్వాత మనం ఇంటికి రావలసిన వారము మనకోసం వేయికళ్లతో ఎదురు చూసే కుటుంబం కాబట్టి గుర్తుంచుకోండి

## వీరశైవ లింగాయత్ సమాజం పాదయాత్రలో పాల్గొన్న మాదిరి పృథ్వీరాజ్ .

తెలుగు వెలుగు నవంబర్ 8.



లోక కళ్యాణార్థం బీరంగూడ వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో బీరంగూడ నుండి గణేష్ గడ్డ దేవాలయం వరకు నిర్వహించిన పాదయాత్రలో భాగంగా, పటాన్‌చెరువులోని బసవేశ్వర విగ్రహం వద్ద పాదయాత్ర చేస్తున్న వీరశైవ లింగాయత్ భక్తులకు మాదిరి పృథ్వీరాజ్ . శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "లోక కళ్యాణార్థం మీరు నిర్వహిస్తున్న ఈ పాదయాత్ర విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు. కార్యక్రమంలో సుధాకర్ గురుస్వామి . వీరశైవ లింగాయత్ సమాజం పటాన్‌చెరువు పెద్దలు ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

## సింగూర్ చౌరస్తా వద్ద పత్తి రైతుల ఆందోళన.



తెలుగు వెలుగునవంబర్ 8

రైతులు పత్తి విక్రయించడంలో తీసుకువచ్చిన సంస్కరణల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని చౌటకూర్ మండలంలోని సింగూర్ చౌరస్తా వద్ద ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. పత్తి విక్రయాలలో ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన సంస్కరణల కారణంగా గతంలో ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తిని సిసిఐ రైతుల వద్ద కొనుగోలు చేస్తుండగా నూతన విధానంలో కేవలం 7 క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తుండడం తేమశాతం 16% నుండి 15 %కి తగ్గించడం, పత్తి విక్రయాలకు స్లాట్ బుకింగ్ లాంటి నూతన విధానాలతో రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన విధానాలను వెంటనే రద్దు చేయాలని పాత విధానంలోనే రైతుల వద్ద నుండి నేరుగా పత్తిని సీసీఐ కొనుగోలు చేసే వెసులుబాటు రైతులకు కల్పించాలని రైతులు డిమాండ్ చేశారు

## ఇ సంగమేశ్వర్ - సంగారెడ్డి

**- 90 శాతం రాయితీపై రైతులకు పంపిణీలి**
**- రూ:3 లక్షల విలువ చేసే పైపులు, తుంపర్ల పరికరాల అందజేత**



తెలుగు వెలుగునవంబర్ 8.

పరీక్షిత్ ఇరిగేషన్ కర్మాగారం శాఖవారి ఆధ్వర్యంలో పలువురు రైతులకు 90శాతం రాయితీపై పైపులు, తుంపర పరికరాలను పంపిణీ చేశారు. శనివారం న్యాల్ కల్ లోని సహకార సంఘం కార్యాలయం ఆవరణలో.. హైదరాబాద్, సంగారెడ్డి, జహీరాబాద్, వికారాబాద్ పరీక్షిత్ ఏరియా మేనేజర్ ఆరేపల్లి వినయ్ కుమార్, స్థానిక సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, జహీరాబాద్ ఆత్మ కమిటీ డైరెక్టర్ విజయకుమార్, అధికార పార్టీ శ్రేణులు సత్యప్ప, శ్రీనివాస్, సురేష్, తదితరులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన రైతులు రమేష్, సంగన్న, విట్టల్ రెడ్డి, ఈరన్న, ఏవన్, బుడ్డెప్ప, మాణయ్య, తదితరులు రూ:7500 చొప్పున..10 శాతం కర్మాగారానికి చెల్లించడంతో.. 12 గురు రైతులకు 90శాతం రాయితీ మేర మంజూరైన పైపులు, తుంపర్లను పంపిణీ చేశారు. ఒక్కో రైతుకు 25 పైపులు, 5 తుంపర్లను అందజేశారు. రబీ సీజన్ ప్రారంభం కావడంతో పంపిణీ చేసిన పరికరాలను రైతులు సద్వినిగం చేసుకోవాలని సహకార సంఘం చైర్మన్ రైతులకు సూచించారు.

## ఈనెల 12న ఉమ్మడి మెదక్ జిల్లా యోగా ఎంపికలు

తెలుగు వెలుగునవంబర్ 8.



సిద్దిపేట జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 12న ఉమ్మడి మెదక్ జిల్లా యోగాసన ఎంపికలు జరుగనున్నట్లు జిల్లా కార్యదర్శి సౌందర్య తెలిపారు. సిద్దిపేట మండలం నారాయణరావుపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఉదయం 9.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ఆసక్తిగల యోగా క్రీడాకారులు తమ జనన ధ్రువీకరణ, ఆధార్, బోనఫైడ్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

## జహీరాబాద్.మండలంలో పేకాట రాయిడ్ల అరెస్ట .

తెలుగు వెలుగు జహీరాబాద్ (నవంబర్ 8.



Didgi గ్రామ శివారులో ఒక చెట్టు కింద పేకాట ఆడుచున్నరన్న సమాచారం మెరకు అక్కడికి వెళ్లి రైడ్ చేయగా 6 మంది జూదరులను, రూపాయలు Rs.17,620/- నగదు, 06 మొబైల్స్ ను సీజ్ చేసి sumotto కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ కాశీనాథ్ తెలిపారు

## దారుణం.. తల్లిని కొట్టి చంపిన కొడుకు

తెలుగు వెలుగునవంబర్8.



టేక్మాల్ మండలం వేల్పుగొండలో తల్లిని కొట్టి చంపిన దారుణ ఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలిలా.. గ్రామానికి చెందిన సుదర్శన్ శుక్రవారం రాత్రి తల్లి సత్యమ్మ(60)తో మద్యం కోసం డబ్బుల విషయమై గొడవ పడ్డాడు. తల్లి డబ్బులు ఇవ్వకపోవడంతో తాగి ఉన్న అతడు కర్రతో కొట్టాడు. తీవ్రంగా గాయపడ్డ సత్యమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కుమార్తె అనురాధ ఫిర్యాదుతో ఏఎస్ఐ కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నిన్నటి నుండి కంది జాతర మహోత్సవాలు.

తెలుగు వెలుగునవంబర్ 8. జిల్లా



సంగారెడ్డి జిల్లా, కంది మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం కార్తీకమాసం, రెండో వారంలో నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కంది మండల కేంద్రంలో (ఆదివారం) నేటి నుండి ప్రారంభం కానున్నాయి, ఆలయ ధర్మకర్తలు, కంది దొరవారి తనయుడు దీపక్ దేశ్ ముఖ్, సునీల్ దేశ్ముఖల ఆధ్వర్యంలో ఉత్సవాలు వైభవంగా నిర్వహించడానికి పూర్తిస్థాయిలో ఏర్పాట్లు మమ్మురంగా కొనసాగించారు, వివిధ గ్రామాల నుండి వచ్చే భక్తుల కోసం అధిక సంఖ్యలో బార్కెట్లు, కందిలోని పురవీధుల్లో లైటింగ్లను ఏర్పాటు చేశారు, వారం రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాల కార్యక్రమాలు ఇలా ఉన్నాయి

## రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక పూజలు.

తెలుగు వెలుగు కరీంనగర్, నవంబర్ 8



తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాలతో, జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నా రెడ్డి అనుమతితో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ మార్కెట్ రోడ్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముఖ్యమంత్రి ఆరోగ్యంగా, సుదీర్ఘంగా ప్రజాసేవ చేయాలని ఆకాంక్షిస్తూ మహిళా కాంగ్రెస్ నాయకులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రోడ్డుకు ఇరువైపులా వైన్ షాపులు ప్రయాణికులు ఇబ్బందులు

ఝరాసంగం ప్రతినిధి తెలుగు వెలుగు నవంబర్ 7,




ఝరాసంగం మండల కేంద్రం లో దారి పొడవునా రద్దీగా ఉండే రోడ్డు అటుపక్కన ఇటుపక్కన వైన్ షాపులు దగ్గర దగ్గర అటువైపు ఇటువైపు ఉండడం వల్ల ప్రయాణికులకు ఇబ్బంది. ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ సంగమేశ్వర దేవస్థానం వచ్చే భక్తులకు ముందుగా దర్శనమిచ్చేది వైన్ షాపులు పవిత్ర పుణ్యక్షేత్రం దర్శించుకోవడానికి ముందు వైన్ షాప్ లో దర్శించుకోవడం చాలా బాధాకరం పూర్తిగా రోడ్డుకు ఆనుకొని వైన్ షాపులు ఉండడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు వుతున్నారు. షాప్ కు వచ్చేవారు పోయేవారు మరియు అక్కడే తాగి పడిపోవడంతో రోడ్డుపైనే వాహనాలు నిలపడంతో చాలా ఇబ్బంది గా మారింది.అటు ఇటు వైపు నుండి వస్తున్న వాహనాలు ఒకదానికి ఒకటి ఢీకొనే పరిస్థితి ఉన్న అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు.

# సామాన్య ప్రజల భద్రత పట్టింపు లేని భద్రతాధికారులు

**జహీరాబాద్ ప్రతినిధి తెలుగు వెలుగు నవంబర్ 8**

తమ నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు చేస్తున్న సంబంధిత శాఖ అధికారులు ఎందరో ఉన్న ఒకరికి కూడా పట్టింపు లేదు. కనీస భద్రత ప్రమాణాలు పాటించని దుకాణములు సంస్థలు పర్మిషన్ల కాగితాలకే పరిమితం అవుతున్న నిబంధనలు నిత్యం వేల మంది సందర్శించే వ్యాపార సంస్థల వద్ద ఏ దైనా జరిగితే ఎవరు బాధ్యులు జహీరాబాద్ పట్టణంలో రోజురోజుకు చిన్నచిన్న వ్యాపార సంస్థలు పెద్ద ఎత్తున విస్తరించడంతో జహీరాబాద్ వ్యాపార సంస్థలు ఉన్నాయి ఆ వ్యాపార సంస్థలలో ప్రజా సంక్షేమం కోసం ప్రజా శ్రేయస్సు కోసం పాటించాల్సిన ఎలాంటి నిబంధనలను కూడా పాటించకుండా వ్యాపార సంస్థలు నడిపిస్తున్నారు. ముఖ్యంగా పెట్రోల్ పంపులు పెద్దపెద్ద షాపింగ్ మాల్స్ తినుబండారాలను తయారు చేసే మిఠాయి షాపులు హోటల్లు లాడ్జిలు మొదలగు సంస్థల వద్ద ఏవైనా ప్రమాదాలు జరిగితే నివారించడానికి ఎలాంటి భద్రతపరమైన వస్తువులు




లేకుండానే సంస్థలు నిర్వహిస్తున్నారు వీటన్నింటినీ చూస్తూ మామూళ్ల మత్తులో నిశ్శబ్దంగా ఉంటున్న అగ్నిమాపక శాఖ కొన్ని పెట్రోల్ పంపులు వద్ద పెట్రోల్ పంపు నిర్వహించడానికి కావలసిన నిబంధనలు ఏవి పాటించకుండా ఉన్నప్పటికీ అగ్నిమాపక సిబ్బంది వారికి అనుమతులు ఇచ్చి వారి వద్ద ఎలాంటి నిబంధనలు లేకపోయినా కూడా ప్రతి సంవత్సరం వారి యొక్క లైసెన్సులు రెన్యువల్ చేస్తున్నారు ముఖ్యంగా పెద్దపెద్ద షాపింగ్ మాల్స్ నిర్మాణం చేస్తే దానికి నాలుగు దిక్కుల ఫైర్ ఇంజన్ కూడా తిరగాల్సిన నిబంధనలు ఉన్నాయి అయినప్పటికీ నీ ఏ ఒక్క ఫీట్ స్థలం లేకపోయినా అనుమతులు ఇస్తానన్నారు. వీరి అనుమతులతో మున్సిపల్ వాళ్లు కూడా భవనం నిర్మించడానికి అనుమతిస్తున్నారు

# జాతీయ ఎస్సీ కమిషన్ వారి నోటీసుల మేరకు

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబరు 8**

జాతీయ ఎస్ టీ కమిషన్ వారి నోటీసుల మేరకు హైదరాబాద్, దిలకుష్ గెస్ట్ హౌస్ లో జరిగినఎస్ టీ కమిషన్ వారి ముందు పిర్యాదు దారులు అయిన కారం శ్రీ రాములు , ఇతర ఆయిల్ పామ్ రైతులు మడివి బాలరాజు, కారం వసంత రావు, చెలికాని వెంకట రావు, ఆయిల్ పామ్



రైతు సంఘం నాయకులు తుంబూరు ఉమా మహేశ్వర రెడ్డి హాజరు అయినారు. ప్రతివాదులు గా ఉన్న హార్టికల్చర్, %ఱ%, ఆయిల్ ఫెడ్ తరుపున, డైరెక్టర్ అఫ్ హార్టికల్చర్ %ఱ% ఆయిల్ ఫెడ్ ఎండీ అయినటువంటి, యాస్మిన్ భాషా (ఐఏఎస్) జె డి హెచ్,హార్టికల్చర్ జె డి హెచ్ సరోజినీ , ఆయిల్ ఫెడ్ తూర్పు సుధాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, తదితరులు హాజరు అయినారు.

ఈ విచారణ జాతీయ కమిషన్ సభ్యులు ఝాటోత్ హుస్సేన్ నాయక్ ,ఎస్ టీ కమిషన్ అధికారుల సమక్షంలో జరిగింది. గత విచారణ లో కమిషన్ చూచినట్లుగా 70 మంది రైతుల తోటలు(అప్పటి జాబితా) లో 28 మంది రైతులఐ ఐ ఓ పి ఆర్ తోట లలో ఐ ఐ ఓ పి ఆర్ పరిశీలించి నివేదిక ఇచ్చింది. ఇది అసమగ్రం ఉంది అని హార్టికల్చర్ కమీషనర్ ఎస్ టీ కమిషన్ కు చెప్పారు. ఈ సందర్భంగాఎస్ టీ కమిషన్ కు ఆయిల్ రైతులు ఒక సంచలన డాక్యుమెంట్ అందించారు. ఆ డాక్యుమెంట్ లో, ఆయిల్ పామ్ మొక్కల పెంపకం, పంపిణీ లో కంపెనీ లు నిర్లక్ష్యం గా వ్యవహారిస్తున్నాయి,

# అమీన్పూర్ తహశీల్దార్పై కబ్జాదారుల దాడి

**తెలుగు వెలుగునవంబర్ 8.**

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండల తహశీల్దార్ వెంకటేశంపై దాడి జరిగింది. మున్సిపల్ పరిధిలోని భవానీపురం ప్రభుత్వ సర్వే నం.630లో 500 గజాల పార్క్ స్థలం కబ్జా చేస్తున్నారని స్థానికులు ఫిర్యాద చేశారు. దీంతో అక్రమ నిర్మాణాల పర్యవేక్షణకు వెళ్లిన %వీ=ా% వెంకటేశంపై కబ్జాదారుడు శ్రీకాంత్ అనుచరులతో దాడికి పాల్పడ్డాడు. దాడిలో %వీ=ా%కు స్వల్ప గాయాలు కాగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు



# రేపటి నుంచి మద్యం షాపులు బంద్: CP

**తెలుగు వెలుగునవంబర్ 8. కే యాదగిరి**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో నియోజకవర్గం పరిధిలో 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు సీపీ సజ్జనార్ వెల్లడించారు. రేపు సా.6 నుంచి ఈ నెల 11న (పోలింగ్ తేదీ) సా.6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు. ఈ నెల 14న కౌంటింగ్ సందర్భంగా ఉ.6 నుంచి 15న ఉ.6 గంటల వరకూ ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు. నిర్దేశించిన సమయాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్బులు కూడా మూసివేయాలన్నారు.




# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువ

**తెలుగు వెలుగు నవంబర్ 8**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారు ఈరోజు (నవంబర్ 8) తన 56వ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఝరాసంగం మైనార్టీ మండల్ వైస్ ప్రెసిడెంట్ యుత్ కాంగ్రెస్ ఇస్రావుల్ హక్ ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ గ్రామానికి చెందిన రేవంత్ రెడ్డి, గ్రామీణ ప్రాంతం నుండి రాష్ట్ర రాజకీయాల్లోకి ఎదిగి, ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రజాసేవ చేస్తున్నారు.నిరంతరం రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కృషి చేస్తున్నారని మాజీ ఉపసర్పంచ్ జన్మదిన సందర్భంగా సందర్భంగా పేర్కొన్నారు.



# మల్యాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు మల్యాల నవంబర్08**

మల్యాల మండల కేంద్రంలో ని సోనియా గుడి వద్ద తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మల్యాల మండల కేంద్రంలో సోనియమ్మ గుడి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ మరియు యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



కేకు కత్తిరించి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ వెలుమా లక్ష్మారెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మ్యక లక్ష్మణ్, తోట్ల చంద్రశేఖర్, నాగులపేట సంజీవ్, వీరభతిని ప్రసాద్ తాళ్ల హరినాథ్, నులుగొండ సురేష్, అల్లూరి రాజిరెడ్డి, మంద తిరుపతి సుల్తాన్ సుదర్శన్, సల్మాన్, సొంత ప్రకాష్ రెడ్డి, స్వామి రెడ్డి, ఎండి ఇమామ్, అంజిరెడ్డి, గడి అనిల్, నల్లపు మల్లేశం, మనోజ్ క్రాంతి, కోరే రెడ్డి ,జంగిలి హనుమంతు, మల్లయ్య, భోగరాజు, శంషుద్దీన్, మురళి, సాయి, రాజేశం, బాల హనుమాన్లు, వీరభద్ర పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తే మట్టెల పంపిణీ..

**గంభరావుపేట నవంబర్ 8 తెలుగు వెలుగు**

గంభీరావుపేట మండలంలో శనివారం రోజు లక్ష్మి రమేష్ కూతురి వివాహానికి కరీంనగర్ డైరీ పాల కేంద్రం ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంట రమేష్, డైరెక్టర్లు గంట శ్రీనివాస్, కొకటి నరసింహులు, కలకుంట్ల ముత్యంరావు, ప్రధాన కార్యదర్శి కార్తీక్ సలహాదారు గోగు రాములు పాల్గొన్నారు



# రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**గంభీరావుపేట నవంబర్ 8 తెలుగు వెలుగు**



రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట మండల కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు,చిత్రపటం ముందు బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు, జిల్లా ఉపాధ్యక్షులు కొమరిశెట్టి తిరుపతి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించే విషయంలో అన్ని వర్గాల ప్రజలు హాజర అభిమానిగా ప్రజల ఆదరణ పొందిన మహా నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో తిరుపతి తో పాటు మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య మాజీ ఎంపీటీసీ ఇరిగి పరుశరాములు, ఏఎంసీ డైరెక్టర్లు బాలరెడ్డి ప్రభాకర్ రాజనర్సు లింగం పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శనిగరపు శంకర్, పార్టీ సీనియర్ నాయకులు బంగ్లా రాజు గౌడ్ పంతం సురేష్ దేశెట్టి రాజశేఖర్ లక్ష్మీనారాయణ గౌడ్ ఎల్ల బాలకృష్ణ ఒరగంటి నరసింహులు ఎండి అభిబ్ కాశీ రాములు, టేకుమల్ల ప్రవీణ్ ప్రసాద్ రావు, గంద్యాడపు శంకర్, బంటు ప్రసాద్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీపతి కళ్యాణ్ కుమార్

**తెలుగు వెలుగు కరీంనగర్, నవంబర్ 8**




కరీంనగర్ సర్టిఫైడ్ మోటార్ డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా శ్రీపతి కళ్యాణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గంగిపెల్లి చంద్రశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా విశ్వనాద్ బలరాం, ముఖ్య సలహాదారులుగా ఎల్లం సత్యనారాయణ, పత్తి శ్రీకాంత్‌లను ఎంపిక చేశారు. కార్యక్రమంలో బొమ్మన రాజేష్, సయ్యద్ నిసార్, రాజు బిస్మిల్లా ఖాన్, రాజయ్య, మధుకర్ రెడ్డి, కిషోర్ కుమార్, భోజ స్వప్న, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.అధ్యక్షుడిగా ఎన్నుకోబడిన శ్రీపతి కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ, డ్రైవింగ్ స్కూల్స్ అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు కచ్చితంగా పాటిస్తూ లెర్నర్స్‌కి పూర్తి మెలుకువలు నేర్పించాలని స్కూల్ యజమానులను కోరారు. తనను విశ్వసించి ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# పత్తి రైతుల పైన కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి మానుకోవాలి

**- సీసీఐ అధికారులు పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలి**

**- పత్తిలో తేమశాతం 18 నుంచి 20 వరకు ఉన్న కొనుగోలు చేసి పూర్తి మద్దతు ధర ఇవ్వాలి**

**తెలుగు వెలుగునవంబర్ 8.**

నేషనల్ హైవే టోల్ ప్లాజా కంకోల్ వద్ద తెలంగాణ పత్తి రైతులు అహర్నిశలు కష్టపడి పండిస్తున్న తెలంగాణ రైతాంగానికి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిఎండి చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ విధిస్తున్న ఆంక్షలు సంఖ్యలను నిరసిస్తూ మద్దతు ధర కోసం కాంగ్రెస్ సిపిఎం బిఆర్ఎస్ పార్టీల నాయకులు వివిధ గ్రామాల రైతులు మద్దతు ధర కోసం రాస్తారోకోచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ పత్తి మద్దతు ధర కనీసం 18000 వేలు ఇవ్వాలి తేమశాతం 18 నుంచి 20 వరకు ఉన్న పత్తికి పూర్తి మద్దతు ధర కల్పించాలని అదేవిధంగా ఈ సంవత్సరం అకాల వర్షాలకు ఎకరానికి రెండు క్వింటాలు లేక మూడు క్వింటాలు పత్తి మాత్రమే దిగుబడి వస్తుంది అందువలన కేంద్ర ప్రభుత్వం పత్తి రైతుల పైన విరుచుక్కుపడుతున్న మొండి వైఖరి మానుకోవాలని కాపాస్ యాప్ వల్ల రైతులు మార్కెట్లో పత్తి అమ్ముకోవడానికి ఇబ్బంది పడుతున్నారని



# గిరిజన బిడ్డ ఎక్సైజ్ సిఐ జయశ్రీ పై కుట్రపన్నారా?

**- వర్క్ మైండ్ గల సిఐని అందరూ కలిసి టార్గెట్ చేశారా?**

**తెలుగు వెలుగు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 8**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో గత మూడు రోజుల క్రితం ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్ అఖిల ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడం కొత్తగూడెం ఎక్స్చేంజ్ శాఖ లో కలకలం సృష్టించింది గత కొన్ని రోజులుగా విధులను ఎస్ఐ హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్స్ సిబ్బంది విధులను బహిష్కరిస్తూ మాకు న్యాయం చేయాలని అంటూ మాస్టర్ పడుతూ ఏమి పని చేయకుండానే ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లోనే ఉంటున్నారు. మహిళా కానిస్టేబుల్ అఖిల కి మద్దతుగా బుధవారం హైదరాబాదు నుండి యూనియన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు రాజిరెడ్డి యూనియన్ నాయకులు మహిళా కానిస్టేబుల్ ను కలిసి పూర్తి వివరాలు అడిగి తెలుసుకోవడం అక్కడి నుండి వివిధ స్టేషన్లో నుండి వచ్చిన సిబ్బందితో కలిసి జిల్లా ఎక్సైజ్ కార్యాలయానికి చేరుకొని సూపరెంట్ జానయ్యకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇదంతా బాగానే ఉంది కానీ మహిళా కానిస్టేబుల్ ఎక్కడ ఆత్మహత్య ప్రయత్నం చేసుకుంది ? ఏ హాస్పటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంది పూర్తి వివరాలు మాత్రం ఎవరు కనుక్కోలేకపోయారు.



# గట్టుదుద్దెనపల్లిలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.

**తెలుగు వెలుగు కరీంనగర్, నవంబర్ 08**

గట్టుదుద్దెనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దీర్ఘాయుష్మంతుడై తెలంగాణ అభివృద్ధికి మరింత కృషి చేయాలంటూ ఆకాంక్షలు వ్యక్తం చేశారు.



# మరణించిన కుటుంబాలను పరామర్శించిన ఎరుకొండ రవీందర్ గౌడ్

**తెలుగు వెలుగుఆత్మకూర్**



ఆత్మకూర్ గ్రామానికి చెందిన నాగేల్లి ఆనందం, తణుగుల ప్రభాకర్ మరణించిన విషయం తెలుసుకున్న ఆత్మకూర్ మాజీ పిఎస్ఎస్ చైర్మన్ ఎరుకొండ రవీందర్ గౌడ్ వారి కుటుంబాలను పరామర్శించారు. బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, "మీకు ఏ కష్టం వచ్చినా మేమున్నాము" అని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఇద్దరి కుటుంబాలకు తలో 25 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, మాజీ సర్పంచ్ నాగేలి సామేలు, జన్ను సాంబయ్య, సంగే రాజు, నాగేల్లి ఆంధ్రయ్య, జన్ను కోటి, బరుపట్ల అన్వేష్, నాగేలి స్వామి, ఇందిరా కాలనీ పురుషుల పొదుపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం నవంబర్ 09 2025

# భారీ వర్షాలతో ఇబ్బందులు పడిన ప్రజలను పరామర్శించిన కల్వకుంట్ల కవిత



**తెలుగు వెలుగు : వరంగల్, నవంబర్ 8:**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మొన్నకురిసిన భారీ వర్షాలతో ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బందులు పడుతున్న ప్రజలను పరామర్శించారు. బాధితుల పరిస్థితిని తెలుసుకునేందుకు ఆమె సమ్మేనగర్ కాలనీలోని ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, "గత 15 రోజుల క్రితమే తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వచ్చారు. అయితే ఇప్పటి వరకు బాధితులకు ఎటువంటి సహాయం అందించలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఆర్డీవోలను వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ, "ఇంత పెద్ద సమస్య వచ్చినా ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు?" అని ప్రశ్నించారు.

# మైసమ్మ ఆలయాల కూల్చివేతపై బండి సంజయ్ ఆగ్రహం

**- అధికారులకు 48 గంటల గడువు**

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 08**
రామగుండం ఎన్‌టీపీసీ రోడ్డుపై ఉన్న 46 మైసమ్మ ఆలయాలను కూల్చివేయడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ దేవాలయాలను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం విచారకరమని పేర్కొన్నారు. వెంటనే పునర్నిర్మాణం



చేయకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు విస్తరణ పేరుతో ఆలయాలను కూల్చివేస్తూ, అదే రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులను వదిలేయడం ఏ ఉద్దేశ్యంతోనో అధికారులు చెప్పాలన్నారు. హైదరాబాదులోని తన నివాసం నుండి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీలకు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. రోడ్డుకు అడ్డంగా మసీదులు కూడా ఉన్నాయి కదా? మరి అవి ఎందుకు కూల్చలేదు? హిందూ ఆలయాలంటే అంత చులకనా? అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు. ఏం తమాషా చేస్తున్నారా? ఎవరి మెప్పు కోసం ఇంత దుర్మార్గంగా ఆలయాలను కూల్చారు? అని మండిపడ్డారు. అధికారులకు 48 గంటల గడువు ఇస్తున్నానని, ఆ సమయానికి కూల్చివేసిన మైసమ్మ ఆలయాలను పునర్నిర్మించకపోతే రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులను కూడా కూల్చివేయాల్సి వస్తుందని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే గోదావరిఖని వచ్చి పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తానని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా సంబంధిత అధికారులందరినీ ప్రజల ముందుకు తీసుకువస్తానని, భవిష్యత్తులో ఏర్పడే పరిణామాలకు వారే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి తాసిల్దార్ శేఖర్ హాజర్ దంపతులకు అభినందనలు



**తెలుగు వెలుగు నవంబర్ 8**
జగిత్యాల జిల్లా వెలుగటూరు మండలం స్తంభం పెల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం జరగగా ముఖ్య అతిథిగా స్థానిక తహసిల్దార్ శేఖర్ ఆరజ రామ్ రెడ్డి లు హాజరై నారు ఈ సందర్భంగా తాసిల్దార్ శేఖర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసిన పాదం లావణ్య సత్తయ్య దంపతులకు అభినందనలు తెలియజేశారు అనంతరం స్తంభంపల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పాదం దుబ్బ స్వామి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి, మన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశ శ్రీధర్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు %డ% తాజా మాజీ వార్డు మెంబర్ పాదం దుబ్బ స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు,మండల రెవెన్యూ ఆఫీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రెగ్యులర్ విద్యాధికారుల ద్వారానే పాఠశాలల పర్యవేక్షణ జరగాలి రఘుశంకర్ రెడ్డి.



**తెలుగు వెలుగు హుజురాబాద్ నవంబర్ 08**
ప్రభుత్వ పాఠశాలల్లో పర్యవేక్షణ కోసం టీచర్లతో కమిటీలు ఏర్పాటు చేయడం సరికాదని, రెగ్యులర్ మండల విద్యాధికారులు, ఉపవిద్యాధికారుల ద్వారానే పర్యవేక్షణ జరగాలని డిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర సహ-ప్రధాన కార్యదర్శి యం. రఘుశంకర్ రెడ్డి ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. హుజురాబాద్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన డిటిఎఫ్ కరీంనగర్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి అధ్యక్షత వహించారు. రఘుశంకర్ రెడ్డి మాట్లాడుతూ. విద్యా విభాగంలో సర్వీస్ రూల్స్ ప్రతిష్టంభన తొలగించి, పాఠశాలల పర్యవేక్షణకు రెగ్యులర్ అధికారులు నియమించాలి. టీచర్లతో కమిటీలు వేస్తే బోధనకు ఆటంకం కలుగుతుంది అని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి చేస్తున్నామంటూ చెబుతున్నా, వాస్తవంగా నిధుల కేటాయింపు తక్కువగా ఉందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుండగా, కార్పొరేట్ విద్యారంగంపై నియంత్రణ లేకపోవడం సమాజ అసమానతలకు దారితీస్తోందన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు రిపోర్టర్ రొడ్డ శంకర్, నవంబర్:08**
వాంకిడి మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురునులే నారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం సీఎం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరిగింది అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది మండల అధ్యక్షులు గురునులే నారాయణ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది అని అన్నారు



# పెరుగుతున్న చలి, పడిపోతున్న ఉష్ణోగ్రతలు బీ అలర్ట్ ..ఈ జిల్లాల్లో ఇక గజగజ



**తెలుగు వెలుగు నవంబర్ 08**
తెలుగు రాష్ట్రాలపై చలి పంజా విసురుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గురువారం రాత్రి నుంచే రాష్ట్రవ్యాప్తంగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుండ గా, ప్రస్తుతం మరింతగా పడిపోయాయి ఇకపై టెంపరేచర్ మరింత తగ్గే అవకాశాలున్నాయని వాతావరణ విభాగం హెచ్చరిస్తోంది. ఇదే సమయంలో ద్రోణి కారణంగా పలు ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉందనే హెచ్చరికలు జారీ అవుతున్నాయి. దీంతో.. ప్రస్తుత సీజన్ లో ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో రాత్రిపూట చలిగాలులు తీవ్రత ఎక్కువైంది. చాలాచోట్ల కని ష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వర్షాలు దాదాపుగా తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో రాత్రి వేళల్లో చలి పెరుగుతుందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. రాబోయే వారం రోజుల్లో వాయవ్య, సెంట్రల్ ఇండియాలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-5 డిగ్రీల సెల్సియస్ తక్కువగా ఉండే అవకాశం ఉంది. సెంట్రల్, వెస్ట్ ఇండియాలో వచ్చే 48 గంటల్లో 2-3 డిగ్రీలు, ఈస్ట్ ఇండియాలో వచ్చే 3 రోజుల్లో 3-4 డిగ్రీలు ఉష్ణోగ్రతలు తగ్గుతాయని అంచనా వేసింది. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

వాగేశ్వరి కళాశాల అధ్యాపకుడికి రెండు బంగారు పతకాలు

# అభినందించిన చైర్మన్ బివిఆర్ గోపాల్ రెడ్డి




**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 08**
శాతవాహన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన స్నాతకోత్సవంలో వాగేశ్వరి డిగ్రీ %ఎ% పీజీ కళాశాల తెలుగు విభాగం అధ్యాపకుడు కుందేటి సత్యనారాయణ విశిష్ట ప్రతిభ కనబరచి రెండు బంగారు పతకాలు అందుకున్నారు. తెలంగాణ గవర్నర్ మరియు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ చేతుల మీదుగా పతకాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బివిఆర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, యూనివర్సిటీ స్థాయిలో రెండు బంగారు పతకాలు సాధించడం సత్యనారాయణ కృషి, ప్రతిభ, క్రమశిక్షణకు నిదర్శనం అని అన్నారు. తెలుగు భాషపై విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించడంలో, బోధనలో నాణ్యతను పెంచడంలో ఆయన పాత్ర ప్రశంసనీయం అని తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వ సేవల్లోకి ప్రవేశించి విద్యా రంగంలో మరింతగా సేవ చేయాలని ఆకాంక్షించారు. కళాశాల తరఫున ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ రత్న గోపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ సతీష్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ చెన్నమల్ల చైతన్య, సీనియర్ అధ్యాపకులు వెంకట్ రెడ్డి, రమణ చారి, ప్రసాద్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు. కళాశాల తరఫున సత్యనారాయణకు ప్రత్యేక అభినందన పత్రం అందజేయాలని నిర్ణయించారు. ఆయన విజయాలు విద్యార్థులకు ప్రేరణగా, అధ్యాపక వర్గానికి ఉత్తేజంగా నిలుస్తున్నాయని అన్నారు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధి నవీన్ యాదవ్ గెలుపుతో సాధ్యం : జువ్వాడి. నర్సింగరావు



**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా కోరుట్ల నవంబర్ 8**
జూబ్లీహిల్స్ అభివృద్ధి నవీన్ యాదవ్ గెలుపుతో సాధ్యమని జగిత్యాల జిల్లా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి. నర్సింగరావు అన్నారు శనివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్ పెట్ డివిజన్లో బాధ్యతలు నిర్వహిస్తున్న జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి అభిమానులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజక వర్గం అభివృద్ధి చెందాలన్నా నవీన్ యాదవ్ గెలుపుతో సాధ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాని కి పేద ప్రజల ఆదరణకు అభివృద్ధికి మారుపేరుగా నిలుస్తుంది అని పేర్కొన్నారు

# భద్రాద్రి టీవీవీపీ ఆసుపత్రులు భేష్

**- ఏజెన్సీ ప్రాంతమైన సేవలు అద్భుతం**
**- సి ఆర్ ఎం- జాతీయ బృందం కితాబు**



**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 8**
కొత్తగూడెం:జిల్లాలో వైద్య సేవలు, ప్రమాణాలు పరిశీలించడాని వచ్చిన సి ఆర్ ఎం కామన్ రివ్యూ మిషన్ బృంద సభ్యులు డాక్టర్ జి బి సింగ్ రాష్ట్ర స్థాయి లో నిన్న ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో జిల్లాలో తాము పరిశీలించిన ఇల్లందు, భద్రాచలం ఆసుపత్రుల సేవలపై ప్రత్యేక ప్రస్తావన తెచ్చారు .మారుమూల ప్రాంతాల్లో సైతం స్పెషలిస్ట్ వైద్య సేవలు అద్భుతంగా అందుతున్నాయని, మంచి ప్రమాణాలు సైతం పాటిస్తూ నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని కొనియాడారు .అన్ని స్థాయిలలో సిబ్బంది సైతం ఎంతో శ్రద్ధ,అంకిత భావంతో తో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆసుపత్రులలో అన్ని వార్డుల ను క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు చాలా మంది రోగులతో తాము మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నామని , వైద్య సేవల పై అందరూ చాలా సంతృప్తిగా ఉన్నారని అన్నారు. ఆసుపత్రులలో వార్డులు, ఆపరేషన్ థియేటర్ ,లేబర్ రూమ్ లు చాలా బాగా నిర్వహిస్తున్నారని,సానిటేషన్ కూడా బాగుందని కితాబిచ్చారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీజేపీ విజయంకోసం పాంచాల రాయునికి ప్రత్యేక పూజలు

**తెలుగు వెలుగు : గీసుగొండ, నవంబర్ 8:**
జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో బీజేపీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి ఘన విజయాన్ని సాధించాలని ఆకాంక్షిస్తూ, గీసుగొండ మండలంలోని



శాయంపేట హవేలీ గ్రామంలో ఉన్న శ్రీ ఆది మహాలక్ష్మి సమేత పాంచాల రాయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమం బీజేపీ గీసుగొండ మండల అధ్యక్షుడు కొంగర రవికుమార్ ఆధ్వర్యంలో జరిగింది. కాకతీయుల కాలంలో నిర్మితమైన ఈ ప్రాచీన దేవాలయంలో అర్చకులు వేద మంత్రాలతో పూజలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంగెం మండల అధ్యక్షుడు దామెరుప్పుల చంద్రమౌళి, 15వ డివిజన్ అధ్యక్షుడు ల్యాదెళ్ల ప్రభాకర్, బీజేపీ నాయకులు రంజిత్, జక్క చేరాలు, బుక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




**తెలుగు వెలుగు వనపర్తి నవంబర్ 8**
పెబ్బేర్ పట్టణంలో యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సీఎం రేవంత్ రెడ్డి 57వ జన్మదినం పురస్కరించుకొని కేకు కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పరమయ్య సాయిరెడ్డి యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ అన్ని శాఖల్లో కలుపుకుని 60,000 పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగు నింపిన గొప్ప మహానేత రేవంత్ రెడ్డి,అదేవిధంగా ఒకవైపు ప్రజా సంక్షేమం,మరొకవైపు అభివృద్ధిని కొనసాగిస్తూ ముందుకు సాగుతున్న రేవంత్ రెడ్డికి నిండు నూరేళ్ల ఆయుష్షు ప్రసాదించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమానికి పెబ్బేర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్,సోషల్ మీడియా కన్వీనర్ రమేష్,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెబ్బేర్ యూత్ కాంగ్రెస్ సభ్యులు శివ, లక్ష్మణ్ యాదవ్,నరేష్ నాయుడు శివ శంకర్,కిషోర్,తోమలపల్లి ప్రెసిడెంట్ శ్రీనివాసులు,శ్రీరామ్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం నవంబర్ 09 2025

# ఉమ్రా యాత్రకు ఝరాసంగం వాసులు

ఝరాసంగం ప్రతినిధి తెలుగు వెలుగు   నవంబర్ 8



వాసులుసౌదీ అరేబియాలోని ఉమ్రా యాత్రకు వెళుతున్న ఝరాసంగం గ్రామానికి చెందిన షౌకత్ అలీ, మరియు జాకీర్ లను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు రుద్రప్ప పాటిల్, నాయకులు అశ్రాఫ్ అలీ, లాఖత్ అలీ, అంజత్ ఇస్మాయిల్. డాక్టర్ రామయ్య హనుమంత్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి ఆన్సర్. ఫక్రుద్దీన్. కృష్ణ. ఖయ్యూం. మౌలానా. శశికాత్ నాయకులు పాల్గొన్నారు.

# రూ.5.49 లక్షల చెక్కులు అందజేత

తెలుగు వెలుగునవంబర్ 8.



అల్లాదుర్గం మండలంలోని 15 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన మొత్తం రూ.5,49,500 చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి అందజేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఈయూఐ మండల అధ్యక్షుడు మహేష్, కోఆర్డినేటర్ జైపాల్, నాయకులు సదానందం, శ్రీశైలం సహా వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బీజేపీ వచ్చాక రైల్వే వ్యవస్థ మొత్తం ట్రాక్ తప్పింది

తెలుగు వెలుగునవంబర్ 8. కే యాదయ్య



రైల్వే అంటేనే సామాన్యులు భయపడిపోయే పరిస్థితి తీసుకొచ్చిండు మోదీ వీళ్లొచ్చాకే కదా.. ఒడిశా బాలాసోర్‌లో బిగ్గెస్ట్ ట్రైన్ యాక్సిడెంట్ జరిగింది. 275 మంది చనిపోయారు. NCRB డేటా ప్రకారం.. ఒక్క 2023లోనే 21 వేల మంది రైలు ప్రమాదాల్లో ప్రాణాలు విడిచారు. ఇక లేటెస్ట్‌గా ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన రైల్వే ప్రమాదంలో 11 మంది చనిపోయారు. రైల్వేలో కవచ్ సిస్టమ్ తీసుకొస్తున్నాం.. ఇక రైలు ప్రమాదాలే ఉండవని ఊదరగొట్టారు... అంతా వట్టి హంబక్ అని తేలిపోయింది...

# BJPతో రేవంత్కు చీకటి ఒప్పందాలు: హరీశ్ రావు

తెలుగు వెలుగునవంబర్ 8. కే యాదయ్య




కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డిది ఫెవికాల్ బంధమని BRS MLA హరీశ్ రావు అన్నారు. రేవంతు చీకటి ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు. 'ఓటుకు నోటు కేసులో రేవంత్పై కేసు ఉన్నా ఎందుకు విచారణ జరగడం లేదు. బిహార్ ఎన్నికలకు డబ్బులు పంపుతున్నారని ఢిల్లీలోని భట్టి విక్రమార్క ఇంట్లో రైడ్స్ జరిగాయి. పొంగులేటి ఇంట్లో రైడ్స్ జరిగితే ఎందుకు ప్రెస్ స్టేట్మెంట్ ఇవ్వలేదు' అని ప్రెస్మీట్లో ప్రశ్నించారు.

## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా గీసుగొండలో కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

తెలుగు వెలుగు : గీసుగొండ, నవంబర్ 8:



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గీసుగొండ గ్రామంలో వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దౌడు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత మాట్లాడుతూ ఆయన, "రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో సీఎం రేవంత్ రెడ్డి శ్రమిస్తున్నారు. అభివృద్ధి మార్గంలో తెలంగాణను ముందుకు తీసుకువెళ్తున్నారు" అన్నారు.

# వివాహ బంధం అత్యంత పవిత్రమైనది

– మడే పూర్ణిమ

తెలుగు వెలుగు : పస్రా



పస్రా మండలం గోవిందరావుపేట గ్రామానికి చెందిన పాడియా లక్ష్మి %-% తులసిరామ్ దంపతుల కుమారుని వివాహ రిసెప్షన్ పస్రా గ్రామంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ మాట్లాడుతూ, "వివాహ బంధం అత్యంత పవిత్రమైనది, అది మనుషుల జీవితంలో ఆనందం, పరస్పర గౌరవం, నమ్మకానికి సంకేతం" అని అన్నారు. కొత్త దంపతులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో నిండాలని కోరారు. తల్లిదండ్రులను అభినందిస్తూ, పిల్లల విజయాలకు వారి కృషి కారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడబిక్షపతి, ఉపాధ్యాయులు అన్నబోయిన కేశవరావు, చక్రధర, దుప్పటి సుందర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 10,11 తేదీలో క్రికెట్ టోర్నమెంట్ .

– హెూప్ న్యూరో హాస్పిటల్ ఎం. డీ. డాక్టర్ కృష్ణ మూర్తి

తెలుగు వెలుగునవంబర్ 8.



తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నవంబర్ 10,11 తేదీలో సంగారెడ్డి పట్టణంలో నిర్వహించే బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ను జయప్రదం చేయాలి హెూప్ న్యూరో హాస్పిటల్ ఎం. డీ. కృష్ణ మూర్తి అన్నారు శుక్రవారం టోర్నమెంట్ కి సంబందించిన కరపత్రం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం, ఆరోగ్యం లభిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణ, జిల్లా అధ్యక్షుడు చింతల సాయి కుమార్, ఎస్. సి. ఎస్. టి. అట్రాసిటీ విజిలెన్స్, %ఎ% మానిటరీ కమిటీ సభ్యులు కాశాపగా ఇమ్మయ్య తదితరులు పాల్గొన్నారు..

# అలేఖ్య ప్లానర్స్ నిబంధనల ప్రకారమే పనిచేస్తుంది

తెలుగు వెలుగు న్యూస్ నందిగామ




నందిగామ పట్టణం అలేఖ్య ప్లానర్స్ యజమాని మాట్లాడుతూ నందిగామలో సోషల్ మీడియాలో మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మా లైసెన్స్ ని రద్దు చేయలేదని కావాలని కొంతమంది పనిగట్టుకొని మాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మాకు జులై నెలలో 2025 న కేవలం నోటీసు మాత్రమే ఇచ్చారని దానికి నేను వివరణ ఇచ్చానని నేను నందిగామ పురపాలక సంఘ పరిధిలో 2018 నుండి ఎల్పిపి గా కొనసాగుచున్నా ఎప్పుడు ఇలాంటి ఆరోపణ ఎదుర్కొనలేదు ఇది పూర్తిగా నిరాధారం వాస్తవ విరుద్ధం. ఎల్ టి పి గా నా కార్యకలాపం కేవలం యజమానితో మాత్రమే సంబంధించినది. భవన నిర్మాణ ప్లానులు సమర్పించు ప్రక్రియ పూర్తిగా ఆన్ లైన్ పద్ధతి అయినందున నిర్దేశిత నియమ నిబంధనలకు లోబడి సమర్పించిన ప్లాన్లు తదుపరి దశలో స్థానిక సంస్థ నుండి పూర్తి స్థాయిలో పరిశీలన చేసిన పిమ్మట మాత్రమే సదరు ప్లాను ధృవీకరించబడుచున్నది తెలియపరిచారు నా ఒక్కడికే కాదు నోటీసులు ఇంకో ఇద్దరికి ఇచ్చారని జీవి ప్రవీణ్ కుమార్ అలియాస్(కేకే ప్లానర్స్) మరొకరు పివి ప్రసాద్ కానీ కేవలం కక్షపూరితంగా నా లైసెన్స్ రద్దయిందని సోషల్ మీడియాలో ప్రచారం కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని వారిపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని మాపై దుష్ప్రచారం చేస్తున్న వారిపై కఠినంగా చర్యలు ఉంటాయని అలేఖ్య ప్లానర్ యజమాని పేర్కొన్నారు

# బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.3 లక్షల 50 వేల చెక్కుల పంపిణీ

తెలుగు వెలుగు నర్సంపేట ప్రతినిధి: కూస సుదర్శన్



చెన్నారావుపేట మండలంలోని బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఈరోజు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన రమేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. చెన్నారావుపేట మండలం ఆమీనాబాద్ తండాలో దొంతి మాధవరెడ్డి ఆదేశాలమేరకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సిద్దన రమేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేసారు. అమినాబాద్ తండా, ఖాదర్ పేట పరిధిలోని సూర్యాపేటతండ, గొల్లభామ తండాలకు చెందిన వాంకుడొతు సునీత, దారవత్ గణేష్, దరవత్ హేమలు, అంగోతు హైమవతి, అనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందారు. ఈ మేరకు బాధిత కుటుంబాలకు అందగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 3 లక్షల 50 వేల రూపాయల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామకాంగ్రెస్ అధ్యక్షుడు భద్రు నాయక్, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, మాజీ ఎంపిటిసి భద్రు నాయక్, అమీనాబాద్ తండా గ్రామ అధ్యక్షుడు రవీందర్, మాజీ సర్పంచ్ స్వామినాయక్, అమీనాబాద్ గ్రామమాజీ సర్పంచ్ బండి బాలరాజు, దరావత్ రాములు, రఘు, బీమా, రాములు, అయిత తిరుపతి, అబ్బిరెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పై బీజేపీ ఆగ్రహం

– "ఓటు చోరీ" ఆరోపణలపై కసుకుంట్ల రంజిత్ కుమార్ తీవ్ర విమర్శలు

తెలుగు వెలుగు : శివనగర్,



తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వెలువడ్డ "ఓటు చోరీ" ఆరోపణలపై బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కసుకుంట్ల రంజిత్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రంజిత్ కుమార్ మాట్లాడుతూ ౦ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోవడంతో ప్రజల్లో ఆ పార్టీపై నమ్మకం కోల్పోయిందన్నారు. "హామీలు నిలబెట్టుకోలేకపోయిన పార్టీలు ఇప్పుడు ప్రజలను మభ్యపెడుతున్నాయి. ఓటు చోరీ అని అరవడం రాజకీయ దౌర్భాగ్యం," అని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ పేర్లను ఉపయోగించి కాంగ్రెస్ నేతలే వివాదాలను సృష్టిస్తున్నారని ఆయన విమర్శించారు. రాజకీయ లాభాల కోసం అసత్య ప్రచారాలు నడపడం ప్రజాస్వామ్యానికి హానికరమని తెలిపారు. వరంగల్‌లో బీజేపీ బలం రోజురోజుకూ పెరుగుతోందని, స్థానిక నేత సురేఖ ఆధ్వర్యంలో పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని పేర్కొన్నారు. అదే సమయంలో, 42 శాతం బీసీ రిజర్వేషన్లను వెంటనే అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం ప్రకటించిన 420 హామీలపై స్పష్టత ఇవ్వాలని, అవి ప్రజలను తప్పుదారి పట్టించేలా ఉన్నాయని రంజిత్ కుమార్ తీవ్రంగా విమర్శించారు.

# సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి.

- నవంబర్ 17,18 తేదీల్లో సిపిఐ బస్ యాత్రను విజయవంతం చేయండం.
- సిపిఐ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ పిలుపు.

తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నవంబర్ 08



భారత కమ్యూనిస్టుపార్టీ సిపిఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్ లో ప్రారంభమయ్యే ఈబస్సు యాత్ర ఖమ్మంలో ముగుస్తుందని ఈ బస్ యాత్రకు సిపిఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కళవేని శంకర్ నాయకత్వంలో సాగుతుందని హుస్నాబాద్ నియోజకవర్గ సిపిఐ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ, భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు మంచాల రమాదేవి కోరారు. శనివారం నాడు హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవనంలో నియోజకవర్గ స్థాయి సమావేశం భారత జాతీయ మహిళా సమాఖ్య సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ అధ్యక్షతన జరిగింది.

# కవ్వంపల్లి ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు

తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 08



జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేటలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి డైనమిక్ లీడర్ అని, లక్ష్యాన్ని సాధించే వరకూ ఆయన అవిశ్రాంత పోరు సాగిస్తారన్నారు. రేవంత్ రెడ్డి సాధారణ జడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రి వరకు ఎదిగిన తీరు అమోఘమని ఆయన కొనియాడారు. రేవంత్ లోని నాయకత్వ లక్షణాలను యువత పుణికి పుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరికతో రగిలిన అసంతృప్తిని రేవంతర్ రెడ్డి చల్లార్చడమే కాకుండా పార్టీ నాయకులందరిని ఏకం చేసి ప్రతిపక్షాల చేత ఔరా అనిపించుకున్నారన్నారు. అంతేకాకుండా ఎవరూ ఊహించని విధంగా బీఆర్ఎస్ ను మట్టికరిపించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి పార్టీ జాతీయ నేతలతోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారని ఆయన గుర్తు చేశారు.

## పెండ్యాల గ్రామం లో ప్రభుత్వ యునాని వైద్య శాల లో వైద్యులను సిబ్బంది ని వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని మరియు ఆంధ్రప్రదేశ్ ఆయుష్ శాఖ వారిని డిమాండ్ చేసిన బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు బిజెపి సైదా

తెలుగు వెలుగు న్యూస్ నందిగామ




ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పెండ్యాల గ్రామం లో గత ప్రభుత్వం నుండి రెండున్నర సంవత్సరాలకు పైగా మూసి ఉన్న ప్రభుత్వ యునాని వైద్యశాల ను తెరవి ఆయుష్ వైద్యులను సిబ్బందిని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆయుష్ శాఖ వారిని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ మాజీ ఉపాధ్యక్షులు బిజెపి సైద డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోనే పెండ్యాల గ్రామం మైనారిటీలు ఎక్కువగా ఉన్న ప్రాంతం మైనారిటీలకు పెట్టింది పేరని బిజెపి సైదా అన్నారు మైనారిటీలు ఎక్కువగా తమ అనారోగ్యాలకు వ్యాధులకు తలనొప్పి కి శారీరక మైన నెప్పు ల నివారణ కు యునాని ఔషధ తైలములు ఎక్కువగా ఉపయోగిస్తారని బిజెపి సైదా అన్నారు కావున్ గతంలో ఇక్కడ ప్రభుత్వ యునాని వైద్య శాలను ఏర్పాటు చేయడం తో ఇక్కడి ప్రజలు యునాని తైల ములకు, ఆయుర్వేద మందులకు అలవాటు పడి ఉన్నారని అన్నారు చాలా రోజులుగా ప్రభుత్వ యునాని వైద్యశాల మూసివేసి ఉండటం తో ఎవరు పట్టించుకోకపోవడంతో వైద్యశాల చుట్టూ గడ్డి పిచ్చి మొక్కలు అడవి లాగ దట్టంగా పెరిగాయని బిజెపి. సైదా ఆవేదన వ్యక్తం చేశారు ఆయుష్ శాఖ వారు యుద్ద ప్రాతిపదికన మూసి ఉన్న ప్రభుత్వ యునాని వైద్యశాల ను వెంటనే తెరవి వైద్యులను సిబ్బందిని వెంటనే నియమించాలని బిజెపి సైదా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

# రాజ్యాంగ హక్కుల సాధన, రాజ్యాంగ రక్షణకై ఛలో ఢిల్లీ...!

**- ఆరె కిశోర్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ జాతీయ మాల మహానాడు.**

**తెలుగు వెలుగు సిద్దిపేట నవంబర్ 08**

ఈరోజు జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు నవంబర్ 26న రాజ్యాంగ హక్కుల సాధన కోసం "ఛలో ఢిల్లీ" కార్యక్రమ కరపత్ర ఆవిష్కరణ ఈరోజు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ముఖ్యఅతిథిగా జాతీయ మాల మహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరె కిశోర్ హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన దినం నవంబర్ 26 రోజే ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాజ్యాంగ హక్కుల సాధన సభ జరపడం జరుగుతుందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఈ దేశానిలో పౌరులకు హక్కులు మరియు వారి ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచుకునే అవకాశాన్ని ఈ దేశానికి సుస్థిర మహోత్తర రాజ్యాంగాన్ని



అందిస్తే రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77 సంవత్సరాలైనా పాలకులు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా దళితులపై దాడులు వారి హక్కుల భంగన కల్పిస్తూ పాల్పడుతున్నారు, ఉదాహరణకి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గావాయ్ గారిపై సుప్రీం కోర్ట్ లోనే మతోన్మాద లాయర్ షూ విసరడం ఒక దేశ అత్యున్నత పదవిలో ఉన్న దళితులకే ఈ పరిస్థితి ఉంటే ఇక దేశంలో ఉన్న సామాన్య దళితుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు, అదేవిధంగా మాల జాతికి ఏ సమస్య వచ్చినా వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ గారు భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు చారిత్రాత్మకంగా సుమారు 1200 కిలోమీటర్ల మహా పాదయాత్ర చేసి ముగింపు రోజు 10 లక్షల మందితో మహాసభ జరిపి ఈ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తేవడం జరిగింది

# జిల్లాలో అవినీతి షరా మామూలే

**- నిన్నటి వరకు బహిరంగ రహస్యం**
**- నేడు బయట పడ్డ విషయం**

**తెలుగు వెలుగు కొమురం భీం రొడ్డ శంకర్, నవంబర్ :08**

జిల్లాలో పౌరసరఫరాల సంస్థ డిఎం, ఓ రైస్ మిల్ యజమాని నుండి లంచం తీసుకుంటూ దొరికిపోయారు. ఈ వార్త నేడు అన్ని పత్రికలలో అందరి నోళ్ళల్లో నానుతున్నది. అది ఈరోజుకి ఒక బ్రేక్ న్యూస్ తప్ప అవినీతికి పాల్పడుతున్న అధికారుల్లో ఏమాత్రం మార్పు ఉండదనేది జిల్లా అధికారులు జగమెరిగిన సత్యం. గతంలో ఇదే పౌర సరఫరాల సంస్థలో కొన్ని వందల క్వింటల బియ్యం మాయమైనవని కేసులు నమోదు కావడం జరిగింది. దాని నుండి ఏమైనా మార్పు వచ్చిందా అంటే...! మార్పు జరిగింది...! అవినీతి ఆ దారిన కాకుండా మరో దారిలో రూపాంతరం చెందింది తప్ప అవినీతి ఆగలేదు. దానికి ఉదాహరణే నేటి సంఘటన.

ఇక జిల్లాలో పౌర సరఫరాల సంస్థ శాఖలో మాత్రమే అవినీతి జరుగుతుందా? అంటే మాత్రం లేదు అనే చెప్పాలి. దాదాపు అన్ని శాఖలలో అవినీతి చాపకింది నీరుల చేరిపోయింది. అవినీతి అనేది ఈ జిల్లాలో షరా మామూలే, దొరికితే దొంగ, లేకుంటే దొర. ప్రతిరోజు వార్త



పత్రికలలో ప్రధాన వార్తగా కథనాలు వెలువబడుతూనే ఉన్నాయి. కానీ ఏ అధికారుల్లో కూడా భయం అనేది లేదు. ఎందుకంటే ఇక్కడ 3 ప్రధాన అంశాలు వారి అవినీతికి ప్రధాన కారణాలు.

1. ఇతర జిల్లాలలో పనిచేసి అక్కడ అవినీతికో, అక్రమాలకో లేదా విధుల పట్ల నిర్లక్ష్యం వహించి పనిష్మెంట్ కింద వచ్చిన అధికారులు కొందరైతే, ఇన్చార్జిలపర్వం కొనసాగడం మరో కారణం. 2. ఏ శాఖలలో ఏం జరుగుతుందో తెలియని, తెలుసుకోలేని అమాయక ప్రజలు కావడం మరో కారణం.

లి 3. కొంతమంది ప్రశ్నించిన ఫిర్యాదు చేసిన సందర్భంలో పట్టించుకునే ఉన్నతాధికారి, ప్రజాప్రతినిధులు సైతం వారికే మద్దతుగా నిలవడం. ఇవి ప్రాధాన్యత సంతరించుకున్న ప్రధానాంశాలు. ఇలాంటి ప్రధాన అంశాలతో జిల్లాలో అధికారుల, ప్రజాప్రతినిధుల వ్యవహార శైలి ఉంటే జిల్లా అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో మనం ఊహించుకోవచ్చు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు 16 వరకు చెల్లించకపోతే 17 నుండి వంట బంద్..

**- సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్**
**- జిల్లా మహాసభలో నూతన కమిటీ ఎన్నిక**

**తెలుగు వెలుగు**

మధ్యాహ్న భోజన కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా మహాసభ ఈరోజు పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది. నీ మహాసభకు ముఖ్యఅతిథిగా సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్



హాజరై మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న రెండు కోట్ల 28 లక్షల బిల్లులు వెంటనే చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తేదీ లోపు వంట బిల్లులు వేతనాలు చెల్లించాలని కార్మికులందరికీ ఇన్సూరెన్స్ పిఎఫ్ ఈఎస్ఐ యూనిఫారం గుర్తింపు కార్డులో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటే వాటిని చెల్లించకుండా ఎమ్మెల్యే హెడ్మాస్టర్లు టీచర్లు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టమని ఒత్తిడి చేయడం సరికాదన్నారు ఇప్పటికే అప్పుల పాలైనటువంటి కార్మికులకు మెనూ అమలు చేయడం సాధ్యం కాదని తెలియజేశారు. మధ్యాహ్న భోజన వంట కార్మికుల్లో మెజార్టీ కార్మికులు ఎస్సీ ఎస్టీ బీసీలకు సంబంధించిన పేద కిందిస్థాయి తరగతి ప్రజలు వాళ్ళు శనివారం ఈ అప్పుల బాధలు భరించలేక ఇంట్లో ఉన్న సామాన్లు తాళిబొట్లు తాకట్టు పెట్టి బతుకుతెరువు కోసం శనివారం వంట కార్మికులుగా కొనసాగుతున్నారు.

# హ్యాపీ బర్త్ డే టూ యూ విజ్జన్న..

**- మెనీ హ్యాపీ రిటర్న్స్ అఫ్ ది డే..**
**- వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు జన్మదిన వేడుకలు..**
**- 59 కిలోల కేకు ప్రత్యేకంగా తెప్పించి.. ఎమ్మెల్యే తో కేకు కట్ చేయించి..**
**- పుట్టినరోజు వేడుకలు వైభవంగా నిర్వహించిన వెలిచాల**

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 08**

పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు జన్మదిన వేడుకలను హైదరాబాదులో శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాదులో పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు 59వ జన్మదినం పురస్కరించుకొని రాజేందర్ రావ్ ప్రత్యేకంగా 59 కిలోల కేకు తెప్పించి పుట్టినరోజు వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే విజయ రమణరావు చేత కేక్ కట్ చేయించి ఎమ్మెల్యేకు రాజేందర్రావు శాలువా పూలమాల వేసి ఘనంగా



సత్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు విజయ రమణారావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్రావు మాట్లాడుతూ పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పేదల పక్షపాతిగా వ్యవహరిస్తూ ప్రజల సేవలో తరిస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నీతిగా నిజాయితీగా స్వచ్ఛందంగా పేదలకు అండగా నిలుస్తూ అత్యుత్తమ ఎమ్మెల్యేగా రాష్ట్రంలోనే మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని తెలిపారు. పెద్దపెల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా మాడల్ గా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పెద్దపెల్లి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆయురారోగ్యాలతో విలసిల్లుతూ పెద్దపెల్లి ప్రజలకు సేవలందిస్తూ మరింత మంచి పేరు తెచ్చుకోవాలని రాజేంద్ర రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గంట శ్రీనివాస్, ఆకుల నరసన్న, కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్, బట్టు వరప్రసాద్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు..

**తెలుగు వెలుగు కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 08:**



కామారెడ్డి పట్టణంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు కైలాస శ్రీనివాసరావు పట్టణ అధ్యక్షుడు పండ్లరాజు, గుడుగుల శ్రీనివాస్, ఐరేని సందీప్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి.. మిఠాయిల పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి ఆసుపత్రిలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి చిరకాలం ఆరోగ్యంగా ఉండాలని దేవుడిని ప్రార్థించారు. తెలంగాణ పునర్నిర్మాణంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలకపాత్ర పోషిస్తున్నారని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. సంక్షేమ రంగానికి పెద్దపీట వేస్తూ.. ఆరు గ్యారంటీల అమలు కోసం సీఎం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పదేళ్లుగా దోపిడీకి గురైన తెలంగాణను గాడిలో పెట్టేందుకు రేవంత్ చేస్తున్న పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు నిండు మనసుతో మద్దతు పలుకుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ రాజా గౌడ్, మాజీ కౌన్సిలర్,లు లడ్డు, అంజద్, పొదిళ్ల రాజు, కన్నయ్య, రవీందర్ గౌడ్, మహమ్మద్అన్వర్, బట్టుమోహన్, తేజ ప్రసాద్, రామ్మోహన్, కాళ్ల గణేష్, ఆనందరావు, లక్క పతిని గంగాధర్, నర్సింలు, వల్పి శెట్టి లక్ష్మీరాజ్యం , అజీజ్ ,ఖుర్షీద్, అంతంపల్లి సుధాకర్ రెడ్డి, అజీజ్, సురేష్,సిరాజుద్దీన్, పంపరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో స్పందించిన పోలీసులు సుఖాంతమైన బాలిక మిస్సింగ్ మిస్టరీ

**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా: తెలుగు వెలుగు**



మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నోబుల్ స్కూల్లో ఏడవ తరగతి చదువుకుంటున్న శృతిక అనే అమ్మాయి శుక్రవారం సాయంత్రం తప్పిపోయిన సంఘటన స్థానికంగ సంచలనాన్ని సృష్టించింది. అమ్మాయి తల్లితండ్రులు బంధువుల ఆక్రందన ప్రజలు ప్రజాసంఘాల ఆందోళనతో నోబుల్ స్కూల్ వద్ద వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

బాలిక తల్లిదండ్రుల నుండి పిర్యాదు తీసుకున్న జవహర్ నగర్ పోలీసులు కేసు ఫైల్ చేసి తమదైన శైలిలో దర్యాప్తు ముమ్మరం చేశారు. సిఐ సైదయ్య ఆధ్వర్యంలో ఎస్ ఐ వేణుమాధవ్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కేసును కొన్ని గంటల్లో ఛేదించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వేణుమాధవ్ మీడియాతో మాట్లాడుతూ కుటుంబ కలహాలు మానసిక వత్తిడితో బాలిక జనగామ దగ్గరలోని ఇటిక్యాల అనే గ్రామంలో ఉన్న వారి బంధువుల ఇంటికి వెళ్లిందన్నారు. సీసీ కెమెరాలతో పాటు కాల్ డేటాను పరిశించి అమ్మాయి ఆచూకీ కనిపెట్టామని అన్నారు. ఆపై బాలికకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లితండ్రులకు క్షేమంగా అప్పజెప్పామన్నారు.

# మొద్దులగూడెంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రేవంత్ రెడ్డి ఫోటోకు పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆ తర్వాత బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పండ్లు, స్వీట్లు పంచి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, "ప్రజా ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. అభివృద్ధి, సంక్షేమం ఈ ప్రభుత్వానికి రెండు కళ్ళు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కొత్త రాజకీయ సంస్కృతి ప్రారంభమైంది" అని పేర్కొన్నారు. ప్రజలందరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి, ప్రజా ప్రభుత్వాన్ని మరింత బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మొద్దులగూడెం, నాయుడుపేట, తాడి సుబ్బన్నగూడెం గ్రామాల కాంగ్రెస్ నాయకులు, యువకులు, మహిళా కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని "జై కాంగ్రెస్", "జై రేవంత్" నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు.

# పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ మీటింగ్.

**తెలుగు వెలుగు : ఇల్లంతకుంట ప్రతినిధి, అర్ రేవంత్ గౌడ్**



ఈరోజు ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఇల్లంతకుంట ఎస్సై ఆధ్వర్యంలో కమ్యూనిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సైబర్ నేరాలపై మరియు ఏదైనా ఆపద వచ్చినప్పుడు డయల్ 100 వినియోగించుకోవాలి అలాగే ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారు విధిగా హెల్మెట్ ధరించాలి మద్యం తాగి వాహనం నడపరాదు, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే పదివేల వరకు జరిమానా మరియు జైలు శిక్ష పడుతుంది కాబట్టి ఎవరు కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని సూచించారు. మొబైల్ ఫోన్ పోయినట్లయితే "సిఈఐఆర్" పోర్టల్ ద్వారా పోయిన మొబైల్ ఫోను గుర్తించవచ్చు. సోషల్ మీడియా ఫేస్బుక్ , టెలిగ్రాం, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ లలో తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం మరియు ఫోటోలు ఇవ్వకూడదు అని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాజయ్య, బాల్ రెడ్డి, కానిస్టేబుల్ రాజేందర్ కొమురయ్య లు పాల్గొన్నారు...

# క్రీడల్లో ప్రతిభ చాటిన మాల్యాల విద్యార్థినీ చంద్రకళ

**తెలుగు వెలుగు మల్యాల నవంబర్08**



జగిత్యాల జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం 14 సంవత్సరాల లోపు బాలురు, బాలికల విభాగానికి సంబంధించిన అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మాల్యాల మండలానికి చెందిన జెడ్‌పీహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థిని కె. చంద్రకళ (8వ తరగతి) డిస్కస్ త్రో విభాగంలో ప్రథమ స్థానాన్ని సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోధ్యాయురాలు పి. నీరజ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. విద్యార్థినీ భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కరాటే మాస్టర్ మన్నన్ ను సన్మానించిన సినీ హీరో సుమన్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
కరీంనగర్ పట్టణంలోని అంబెద్కర్ స్టేడియంలో నేషనల్ లెవెల్ కరాటే పోటీలు జరుగుతుండగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ హీరో సుమన్ శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంతోమంది విద్యార్థులకు కరాటే నేర్పి, వారిని జాతీయస్థాయిలో రాణించేలా కృషి చేస్తున్న వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, కరాటే మాస్టర్ ఎంఏ మన్నన్ కృషిని గుర్తిస్తూ హీరో సుమన్ పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించి మేమెంటో అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులను కరాటేలో ప్రోత్సహిస్తూ రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో ఇంటర్నేషనల్ ప్రతిభ కనబరిచేలా మన్నన్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు శ్రీనివాస్, ప్రవీణ్, వసంత్ కుమార్, సంపత్ కుమార్, మొండయ్య, రాజిరెడ్డి, సురభి వేణుగోపాల్, నాయుడు, పాపయ్య, నరేందర్, ప్రసన్న, లింగంపల్లి లింగయ్య, శ్రీనివాస్, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య జర్నలిస్టులకు ఘన సన్మానం



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
ఆర్యవైశ్య జర్నలిస్టుల సేవలను గుర్తిస్తూ హైదరాబాద్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్యాలయంలో క్లబ్ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం కలం యోధులకు సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణా రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి తో పాటు ఆర్యవైశ్య జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య (మన వార్త) జర్నలిస్టు దెబ్బేటి ప్రవీణ్ ను కమిషనర్ అయోధ్య రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నిస్వార్థంగా ఎలాంటి స్వలాభం ఆశించకుండా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల సేవలు మరువలేనివి అని అన్నారు. అలాంటి జర్నలిస్టు వృత్తిలో ఉంటున్న ఆర్యవైశ్యులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జర్నలిస్టులు, కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో ప్రభుత్వ విప్




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేసి, ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గుడుంబా పట్టివేత



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
నిషేధిత గుడుంబాను ద్విచక్ర వాహనంలో అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేములవాడ రూరల్ ఎస్సై చల్లా వెంకట్రాజం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామం వద్ద శనివారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా నమిలిగుండుపల్లి గ్రామానికి చెందిన పల్లెపు మల్లేశం తన ద్విచక్ర వాహనంలో నిషేధిత 3 లీటర్ల గుడుంబాను తరలిస్తుండగా, గుడుంబాతో పాటు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# ముఖ్యమంత్రి సోదరుడి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆది



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
హైదరాబాద్ హైటెక్స్ లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి%-%మంజుల కుమార్తె రచనా రెడ్డి- అన్నుమన్ రెడ్డి వివాహ వేడుకల్లో శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోటిదీపోత్సవం" కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్/జూబ్లిహిల్స్ నంబర్ 08 తెలుగు వెలుగు**
14సంవత్సరాలుగా రచన టెలివిజన్ వారు కోటి దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని హైదరాబాద్ లో ప్రారంభమై దేశ సరిహద్దులు దాటి భక్త కోటికి హర హర మహాదేవ నామాన్ని వినిపిస్తున్నాయని
తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున వారిని అభినందిస్తున్నా అని
ఆధ్యాత్మికత మనందరికీ ఒక శక్తిని, ఒక స్ఫూర్తిని అందిస్తుందని అన్నారు
నా జన్మదినం కోటి దీపోత్సవం కార్యక్రమంలో మీ మధ్య గడపడం నాకు జీవిత కాల జ్ఞాపకం ఆశీర్వదించిన భక్తకోటికి నా అభినందనలు, శుభా కాంక్షలనిభక్తి టీవీ దేశంలోనే అత్యధిక భక్తులు వీక్షించే ఛానల్ గా మన్ననలు పొందుతోంది
ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించి వచ్చే ఏడాది నుంచి అధికారిక ఉత్సవంగా నిర్వహిస్తాం అనిజాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా జాతీయ పండుగగా గుర్తించాలని ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాస్తాం అనితెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపేందుకు మీ అందరి సహకారం ఉండాలని కోరుతున్నా ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నా అని అన్నారు

# దూల్పేట్ లో 1.2 కేజీల గంజాయి పట్టివేత.

**హైదరాబాద్ నవంబర్ 08 తెలుగు వెలుగు**
లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం ఎస్ టి ఎఫ్ బి టీం ఎస్సై బాలరాజు బృందం దాడులు నిర్వహించారు.
నరేన్ సింగ్ అనే వ్యక్తి వద్ద 1.2 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.
నిందితుని గంజాయిని దూళిపేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.
ఇదే టీం హైదరాబాదు నుంచి సూర్యాపేట ప్రాంతానికి వెళ్తున్నటువంటి 45 కేజీల ఆలమును, 180 కేజీల బెల్లాన్ని పట్టుకున్న పట్టుకున్నట్లు ఎస్టిఎఫ్ బీ టీం సీఐ భిక్ష రెడ్డి తెలిపారు.
ఈ కేసులో బెల్లాన్ని తరలిస్తున్న సోమన్న అనే వ్యక్తిని అరెస్టు చేశారు.

# గోపీనాథ్ గారి ఆశయాలను ముందుకు తీసుకెలుదాం

**హైదరాబాద్/జూబ్లిహిల్స్ నవంబర్ 08 తెలుగు వెలుగు**
పేట్ లోని అంబేద్కర్ నగర్ లో కార్నర్ మీటింగ్లో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు.లి
ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ..
దురదృష్టం మీరందరూ ఇష్టపడి గెలిపించుకున్న గోపీనాథ్ అనారోగ్య కారణంగా చనిపోయారు. మగుదిక్కు లేని ఆ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుచుందని అన్నారు గోపీనాథ్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు వారి సతీమణికి టికెట్ ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ. భర్త లేని సంసారానికి ఎన్ని తిప్పలు ఉంటాయో మనకు తెలియదా? బాధతో, దుఃఖంలో ఉన్న ఆడబిడ్డను కాంగ్రెస్ నాయకులు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారనిసునీతమ్మను అవహేళన చేసిన కాంగ్రెస్ నాయకులకు మీరు బుద్ధి చెప్పాలనిగోపీనాథ్ గారు మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి పేద ప్రజలకు, బస్తీ వాసులకు అండగా నిలిచారునిఎదురీతకు లేడీ నిలుచుంటే అటు దిక్కు రౌడీ నిలుచున్నాడని ఎవరు గెలవాలి? లేడీనా? రౌడీనా?నేను మీకు మాటిస్తున్నాను. నా ఇల్లు ఇక్కడ నుంచి పది నిమిషాలు దూరం. కష్టాల్లో, మీ బస్తీ సమస్యలను పరిష్కరించేందుకు ఏ ఆపదా ఉన్న, ఏ పని పడ్డా సునీతమ్మ ఒకటే కాదు మేమందరం ఆమె కోసం అండగా ఉంటాం. మీకు సేవ చేస్తాం. అని ముఖ్యమంత్రి రోడ్ షోలకు జూబ్లీహిల్స్ ప్రజలు రావడంలేదని కొడంగల్ నుంచి జనాలను తరలిస్తున్నారుకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు 2,500 ఇస్తామని అన్నారు. అవి ఇవ్వకుండా మోసం చేశారనిమహిళలకు 2,500 రావాలంటే బీఆర్ఎస్ ని గెలిపించాలి. హామీలు ఎగ్గొట్టినా గెలిపించారని రేవంత్ రెడ్డి హామీలను అమలు చేయడని అన్నారు జూబ్లీహిల్స్ లోని ఓటర్లు కాంగ్రెస్కి కర్రు కాల్చి వాత పెట్టబోతున్నారనికేసీఆర్ మాట మనిషి. 200 పెన్షన్ని 2,000 చేసింది కేసీఆర్. అనిఆడబిడ్డ కాన్పుకైతే కేసీఆర్ కిట్టు తెచ్చి ఆటో కిరాయి లేకుండా తల్లిని పిల్లని ఇంటికాడ దించింది ఎవరు? బతుకమ్మ చీరలు ఇచ్చింది ఎవరు? కేసీఆర్ కాదా?ఇంటింటికి నల్ల ద్వారా తాగే నీళ్లు ఇచ్చింది కేసీఆర్ అనికరెంటు కోతలు లేకుండా చేసింది కేసీఆర్.రేవంత్ రెడ్డి ఏం చేశాడు? హైడ్రా తేవడం తప్ప? ఈ అంబేద్కర్ నగర్లో కూడా హైడ్రా నోటీసులు ఇచ్చారని నోటీస్ ఇచ్చాక కూడా కాంగ్రెస్కు ఓటేస్తే ఇల్లు కూలగొట్టడానికి అనుమతిచ్చారు అని అనుకుంటాడు రేవంత్ రెడ్డి.. ఇల్లు కూలగొడతాం అన్నాక కూడా ఎవరైనా ఓటు వేస్తారా?రేవంత్ రెడ్డి హైదరాబాదులో ఇల్లులు కూల్చడం తప్ప ఒక్కరి అయిన ఇల్లు కట్టాడా?హైదరాబాదులో కేసీఆర్ లక్ష ఇండ్లు కడితే రేవంత్ రెడ్డి లక్ష ఇండ్లను కూలగొట్టాడని జూబ్లీహిల్స్ లో రేవంత్ రెడ్డిని ఓడగొడితే మహబూబ్నగర్లోని అవ్వ 4000 పెన్షన్ వస్తుందని ఎదురుచూస్తున్నదనినల్గొండ చెల్లి జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ను ఓడగొడితే 2,500 వస్తాయి అని ఎదురుచూస్తున్నదనిజూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ను ఓడ కొడితే కరీంనగర్లో రైతన్న నాకు 15వేల రైతుబంధు వస్తుందని ఎదురుచూస్తున్నాడు. ఫీజు రీయంబర్స్మెంట్ కింద చదువుకునే విద్యార్థులకు స్కాలర్షిప్ ఇవ్వడం లేదు రేవంత్ రెడ్డి అని అరోపించారు కరోనా వచ్చినా కష్టం వచ్చినా ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ విద్యార్థులకు అందించింది కేసీఆర్ ప్రభుత్వం.కరోనా సమయంలో కేసీఆర్ కడుపులో పెట్టుకొని కంటికి రెప్పలా కాపాడుకున్నాడని రేవంత్ రెడ్డి మాటలకు మీ చేతలతో సమాధానం చెప్పాలనిరాష్ట్రంలో రేవంత్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడాలంటే కాంగ్రెస్ పార్టీని ఓడించాలి. బోగసోట్లతోని దొంగోట్లకు గెలవాలని చూస్తున్నారు. కారు గుర్తుకు ఓటెయ్యాలనుకునే వాళ్ళు పొద్దున్నే 6 గంటలకు లైన్లో నిల్చోని కారు గుర్తు మీద కీ అని నొక్కాలని తెలిపారు రోడ్ రోలర్కు చపాతీ మేకర్ కు ఓట్లు పోతాయని రేవంత్ రెడ్డికి దింపుడు కళ్ల ఆశ.సునీతమ్మ ఫోటోతో కారు గుర్తు కు మూడో నెంబర్ మీద ఓటు వేయండని ఓటుకు 5,000 ఇవ్వడం కాదు మహాలక్ష్మి కింద చెప్పినట్టు నెలకు 2,500 చొప్పున రెండు సంవత్సరాలకు 60 వేల రూపాయలు ప్రతి మహిళకు ఇవ్వాలి. నేను అంబేద్కర్ బస్తీ వాసులకు మాటిస్తున్నానని మీరందరూ సునీతమ్మని గెలిపించండి. ఏ బుల్డోజర్ వస్తదో నేను చూస్తా. ఒక సీటి కొడితే పావుగంటలో వచ్చి బుల్డోజర్ కి అడ్డంగా నేను నిల్చుంటా.నని మిమ్మల్ని కాపాడుకునే బాధ్యత బీఆర్ఎస్ తీసుకుంటది. జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ గెలిస్తే బుల్డోజర్ ఉండదు. కాంగ్రెస్ ఉండదని ముస్లింలు కాంగ్రెస్ లేకపోతే లేరు అని అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి. కాంగ్రెస్ కంటే ముందు ముస్లింలు ఉన్నారు. కాంగ్రెస్ ఖతమైన తర్వాత కూడా ముస్లింలు ఉంటారని రేవంత్ రెడ్డికి ముస్లిం సోదరులు ఓటుతో సమాధానం చెప్పాలని అన్నారు

# పాలోనికి ఓటు వేస్తే... ఇంటి బయటే ఉండి అడగాల్సి ఉంటది



**హైదరాబాద్ నవంబర్ 08 తెలుగు వెలుగు**
యాదవ్ ను గెలిపిస్తే.. ఇంటి మనిషిని గెలిపించినట్టని ప్రతిపక్షం ను గెలిపిస్తే పాలొన్ని గెలిపించినట్టనిఇంటి మనిషిని గెలిపిస్తే.. బెడ్ రూమ్ లోకి వెళ్ళి కూడా పని చేయించుకోవచ్చులిఅని అన్నారు పాలోనికి ఓటు వేస్తే... ఇంటి బయటే ఉండి అడగాల్సి ఉంటదినిమూడేళ్ళ అధికారంలో ఉండేది కాంగ్రెస్ పార్టీ నేనవీన్ యాదవ్ ను గెలిపించి అభివృద్ధి చేసుకోండనినవీన్ యాదవ్ గుర్రం లాగ పరిగెత్తే యువకుడు..సామాజిక స్పృహ ఉన్న నాయకుడనిజూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారంలో జగ్గారెడ్డిలిమాట్లాడుతూ మళ్ళీ ఐదేళ్లు మేమే అధికారంలో ఉంటాం అనిజూబ్లిహిల్స్ ఓటర్లు... నవీన్ యాదవ్ యువకుడికి ఓటేయాలని కోరుతున్నపట్టువిడవకుండా రాజకీయ పోరాటం చేస్తున్నాడని అన్నారు మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుంది కాంగ్రెస్ కి గెలిపిస్తే మూడేళ్లు జూబ్లీహిల్స్ అభివృద్ధి జరుగుతుందని జూబ్లీహిల్స్ ఓటర్లు కాంగ్రెస్ ని గెలిపిస్తారని మాకు నమ్మకం ఉంది . బిజెపి టీఆర్ఎస్ అభ్యర్థుల మించినవాడు నవీన్ యాదవ్ వంద రెట్లు బెటర్ . నవీన్ యాదవ్ గెలిస్తే రోజు సీఎం వెంట తిరిగి పనులు చేయిస్తామని అన్నారు . ప్రతిపక్షానికి అవకాశం ఇస్తే... జూబ్లీహిల్స్ కి ఏం పని చేయలేదని . సీఎం రేవంత్ రెడ్డి మాట గౌరవిస్తే..మరింత ఉత్సాహంతో పనిచేస్తారనిఅధికార పార్టీని గెలిపిస్తే ఇంటివాన్ని గెలిపించినట్టుప్రతి పక్ష పార్టీని గెలిపిస్తే పాలొన్ని గెలిపించినట్టనిఇంటిమనిషి ఉంటే బెడ్ రూమ్ దాకా కూడా వెళ్లి పనిచేసుకోవచ్చుజూబ్లీహిల్స్ ఓటర్లు ప్రశాంతంగా ఆలోచించి ఓటేయండని చెప్పారు మా మంత్రులంతా జవాబుదారీగా పనిచేస్తారు కొల్లూరు లో డబుల్ బెడ్ రూమ్ లలో నివసించే వాళ్లకు రేషన్ షాప్ లు లేవనికానీ సీఎం రేవంత్ రెడ్డి చెప్పగానే.. రేషన్ షాపులు ఏర్పాటు అయ్యాయి . ఇవి అభ్యర్థి ఉంది కాబట్టి పని త్వరగే జరిగిపోయిందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే ఎన్ని రోజులు సీఎం దగ్గరికి పోలేదు కాబట్టి లేషన్ దుకాణం కూడా తెలుసుకోలేదు నవీన్ యాదవ్ కు ఓటేయండి అని అడగడానికి వచ్చినప్పుడు అడిగిన వెంటనే దుకాణాలు అన్నారు మంజూరు చేసాంఅని నవీన్ యాదవ్ ను గెలిపించి అభివృద్ధి చేసుకోండి ప్రతిపక్ష పార్టీ గురించి ఏం మాట్లాడంఅనినవీన్ యాదవ్ గుర్రం లాగ పరిగెత్తే యువకుడు నవీన్ యాదవ్ నాకు చిన్నప్పటి నుండి తెలుసని చెప్పారు మంచోడు.. సామాజిక స్పృహ ఉన్న వారని లికేటీఆర్... అభ్యర్థి గెలిస్తే ధర్నాలు చేసుకుంటానని . అధికార పార్టీ MLA గెలిస్తే..అభివృద్ధి జరుగుతుందని . పార్క్ లో వాకింగ్ చేసే వాళ్ళు.. ఇంట్లో పని చేసుకునే వాళ్ళకు... సినీ కార్మికులకు మాట ఇచ్చాడు అందరికీ జవాబుదారీగా ఉంఅని అన్నారు నాలుగు వేల పెన్షన్..మహిళలకు ఇచ్చే 2500 ఇస్తాం అని ఆర్థిక పరిస్థితి కి అనుగుణంగా ప్రణాళిక చేస్తున్నాం అని ఒక్కొక్కటి %జవీ% రేవంత్ చేస్తున్నారని తెలిపారు .ఓపిక పట్టండి అన్ని అమలు అవుతాయని కేటీఆర్ బక్వాస్ మాటలు నమ్మకండికేసీఆర్ వారసత్వం పొందటానికి చూస్తున్నారని ఆయన అవసరాల కోసం కాదు.. ప్రజలు మీ అవసరాల కోసం చూడండిజూబ్లిహిల్స్ లో ఎప్పుడైనా..ఎక్కడైనా ఇండ్లు కూలగొట్టిందా అని అన్నారు

# మన బతుకులు మాత్రం మారలేదు



**హైదరాబాద్/ జూబ్లిహిల్స్ నవంబర్ 08 తెలుగు వెలుగు**
మధుర నగర్ పబ్లిక్ మీటింగ్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడినారు
నవంబర్ 11న ఎన్నికలు జరగనున్నాయి, కాబట్టి అందరూ ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాని కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు గెలిచినంత మాత్రాన జరిగే మార్పు ఏమీ ఉండదు. దయచేసి, ఈ ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇచ్చి, నరేంద్ర మోదీ గారి నాయకత్వాన్ని బలపరచండని స్వతంత్రం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి పార్టీలు పాలించాయి, కానీ మన బతుకులు మాత్రం మారలేదు. కనీసం డ్రైనేజీ నీటిలో నిలబడి మీటింగ్‌లు పెట్టుకోవాల్సిన దుస్థితి వచ్చింది. పేరుకు ధనవంతుల కాలనీగా ఉన్నా, జూబ్లీహిల్స్‌లో కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని అన్నారు రహ్యత్ నగర్, వెంగళరావు నగర్, బోరబండ కాలనీల్లో మురుగు నీరు పారుతున్నా, ఈ కంపు వాసనలో ప్రజలు ఎలా బతుకుతున్నారో కేసీఆర్ ఒక్క రోజైనా ఆలోచించారా? వర్షం వస్తే రోడ్లన్నీ మునిగిపోతుంటాయి. ఇక్కడ 11 ఏళ్లుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉన్నా, జూబ్లీహిల్స్‌ను కేసీఆర్ పూర్తిగా పట్టించుకోలేదు. ఖైరతాబాద్, షేర్‌లింగంపల్లి, కూకట్‌పల్లి, సనత్‌నగర్‌ల లాగా జూబ్లీహిల్స్ అభివృద్ధి చెందకపోవడానికి కారణం ఏమిటి?
కేసీఆర్ మీరు ఒక్కసారి జూబ్లీహిల్స్ వీధుల్లో పాదయాత్ర చేస్తే, మీరు చేసిన అభివృద్ధి ఏంటో తెలుస్తుందనిజూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలి. మన మీద ఈ పార్టీలకు విశ్వాసం లేదు. ఈ పార్టీలకు ఓటేస్తే మనల్ని మనమే మోసం చేసుకున్నట్టే. అని
బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఈరోజు ఎంఐఎం (%వీ×వీ%) పార్టీ యొక్క కీలుబొమ్మలుగా మారాయి. ఈ మూడు పార్టీలు నిజానికి ఒక్కటే. పాతబస్తీలో మజ్లిస్ నేతలు హిందువులపై దాడులు చేశారు. పాతబస్తీలో మంత్రులు పర్యటించాలంటే ఎంఐఎం కార్యాలయం అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి. రేపు జూబ్లీహిల్స్‌కు కూడా అదే పరిస్థితి రావచ్చు. మహిళలకు రూ.2500, నిరుద్యోగులకు రూ.4000 భృతి వంటి హామీలు అమలు చేయకుండా, ఇప్పుడు డబ్బులతో ఓట్లు కొనాలని చూస్తున్నారు. మోసపూరిత పార్టీలకు ఓటు వేయకుండా, ఆత్మగౌరవంతో ఈ రెండు పార్టీలపై ప్రతీకారం తీర్చుకోవాల్సిన సమయం ఇది. జూబ్లీహిల్స్ ప్రజలు అమ్ముడుపోకుండా పులిబిడ్డల్లా నిలబడాలి
ఈ ప్రభుత్వంలో ద్వంద్వ వైఖరి స్పష్టంగా కనిపిస్తోంది. మెహదీపట్నం, ఎర్రగడ్డ ప్రాంతాల్లో ఖబర్‌స్తాన్‌ల కోసం స్థలం ఇవ్వడానికి మనసొచ్చింది, కానీ బంజారాహిల్స్‌లో పెద్దమ్మ తల్లి గుడికి ఐదు గజాల స్థలం ఇవ్వడం మాత్రం కుదరలేదు. హిందూ దేవాలయాల కోసం స్థలం కేటాయించడంలో ఇంత నిర్లక్ష్యం ఎందుకు? మజ్లిస్ పార్టీ వద్దన్నందుకు అజారుద్దీన్‌కు టికెట్ ఇవ్వకుండా, ఆ మజ్లిస్ నేతకు టికెట్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి, మంత్రులు పాలన చేయకుండా కేవలం జూబ్లీహిల్స్‌పై దృష్టి పెట్టారు. 10 ఏళ్లుగా చేయని అభివృద్ధిని ఇప్పుడు కేసీఆర్ చేస్తారా? అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ తన కుటుంబాన్ని అభివృద్ధి చేసుకున్నాడు కానీ, తెలంగాణను అభివృద్ధి చేయలేదు. కేసీఆర్ కూతురే ఆ పార్టీని వదిలి వెళ్ళిపోయినప్పుడు, మనం ఆ పార్టీకి ఓటు వేయాలా?
ప్రజల క్షేమాన్ని కోరే బీజేపీకి ఓటేయండి. కరోనా సంక్షోభం సమయంలో కూడా సుమారు 80 కోట్ల మంది పేద ప్రజలకు మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉచితంగా బియ్యాన్ని అందించారు. మోదీ గారి నాయకత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం. ప్రజల తరపున పోరాడుతున్న, ప్రతీక్షణం అండగా నిలబడే లంకేల దీపక్ గారిని గెలిపించుకుందాం. నరేంద్ర మోదీ గారి నాయకత్వాన్ని బలపరుద్దాం.అని అన్నారు

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం నవంబర్ 09 2025

# ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి.



- కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

బాలానగర్ పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం పరిశీలన

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలానగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు? స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మొత్తం 238 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 48,325 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామక్రిష్ణ, అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

# సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు .




**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 8**

కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న నాయకులు కార్యకర్తలు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు.నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి లాంగ్ లీవ్ రేవంతన్న అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ,సుడా చైర్మన్ జూబ్లీ హిల్స్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ లో అటెండ్ కాలేకపోయారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని ఇప్పటికీ అమలవుతున్న సంక్షేమ పథకాలతో పాటు రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలను అమలు పరచేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.ప్రజల ఆశీర్వాదంతో వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ప్రజా జీవితంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గుండటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి,కొరివి అరుణ్ కుమార్,కుర్ర పోచయ్య,బొబ్బిలి విక్టర్,జీడీ రమేష్,మీరజ్,ఖలీల్,భారీ బషీర్,కొట్టే ప్రభాకర్, యనమల మంజుల, మహాలక్ష్మి,ఊరడి లత,పద్మ,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంట రైతులను ఆదుకోవాలి

- పత్తి పంట కొనుగోలుపై సి సి ఐ పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలి
- సిపిఎం నాయకులు రమేష్ గౌడ్ డిమాండ్






**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**

కేంద్ర ప్రభుత్వం సి సి ఐ పత్తి పంట కొనుగోలు పై పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలని కోరుతూ... శనివారం పత్తి రైతులు సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని కంకోల్, 65 జాతీయ రహదారి టోల్ గెట్ వద్ద నిరసన ధర్నా రాస్తారోకో కార్యక్రమం నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మునిపల్లి మండల నాయకులు రమేష్ గౌడ్ మాట్లాడుతూ..కేంద్ర బిజెపి ప్రభుత్వం సిసిఐ అధికారులు పత్తి పంట కొనుగోలుపై అనేక ఆంక్షలు పెట్టి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆ యొక్క నిబంధనలు వెంటనే ఎత్తివేయాలని పత్తి పంట రైతులను ఆదుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పత్తి ఎకరాకు 7 క్వింటాళ్ల నిబంధన తేమ శాతం ఎత్తివేయాలి అలాగే కాపాస్ యాప్ ను తొలిగించి.పత్తి రైతు లను ఆదుకోవాలి, పత్తి దిగుమతి ఆపివేయాలి దిగుమతి సుంకం పెంచాలి, అకాల వర్షాలకు నష్టపోయిన రైతంగానికి నష్టపరిహారం అందించాలని, కేంద్ర మంత్రులు జోక్యం చేసుకోని. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయికుమార్ మండల ప్రధాన కార్యదర్శి శశికుమార్ . కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ . రైకోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి . తాజా మాజీ ఎంపీటీసీపాండు నాగేష్. రాజేందర్. ఆనంద్. యాదయ్య. శంకరయ్య. వెంకటేశం. తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా మైసమ్మ ఆలయాలపై విధ్వంసం

- తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 08:**



గోదావరిఖని పట్టణంలో భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా, సుమారు 48 మైసమ్మ ఆలయాలను అధికారులు కూల్చివేయడం పట్ల పెదపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది భక్తుల విశ్వాసాన్ని అవమానపరచే చర్యగా మాత్రమే కాకుండా, స్థానిక ప్రజల సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను తాకే దురదృష్టకర సంఘటనగా పరిగణించాలన్నారు. ప్రజల భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోకుండా, సాంప్రదాయంగా పూజిస్తున్న దేవాలయాలను ధ్వంసం చేయడం పూర్తిగా అన్యాయం అని, ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా జిల్లా మంత్రి శ్రీధర్ బాబును కోరారు. భక్తుల మనోభావాలను గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత. ఈ ఘటన పట్ల నిర్లక్ష్యం చూపిస్తే, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా ఉండవని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్తానని తెలిపారు. గోదావరిఖని ప్రజలు చూపుతున్న ఆవేదనను అర్థం చేసుకుని, ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 8**





జమ్మికుంట పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ఆవరణలో శ్రీ గోవిందాంబ సమేత శ్రీ మద్విరాట్ శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మంత్రశిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవ శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ జగత్ మహా మునీశ్వర స్వామి ఆలయ పీఠాధిపతులు శ్రీ బసవత్తుల రాజమౌళీశ్వర స్వామి వారి పర్యవేక్షణలో అర్చక బృందం వేదమంత్రచరణ మధ్య సుప్రభాతం, విశ్వకర్మ ఉపనిషత్ పారాయణం, గోపూజ, పంచ వల్లవ తోరణాలలంకరణ, గణపతి పూజ, పుణ్యా వచనం, దీక్ష కంకణ ధారణ, యజ్ఞోపవీత ధారణ, అంకురార్పణ, విశ్వ జ్యోతి ప్రజ్వలన, పంచ బ్రహ్మ, మరి ఛాయని నవబ్రహ్మ, యోగిని, ఏకాశిత వాస్తు క్షేత్ర పాలిత , సర్వతో భద్రాద్రి మంట పారాధన, అగ్ని ప్రతిష్ట, తీర్థ గోష్టి, సాయంత్రం పంచామృతాభివాసం, పంచవర్ణ పూజ, యంత్ర పూజ, అష్టోత్తర ద్వ శా క్షర మంత్ర హవనం, బలి హరణ కార్యక్రమాలను నిర్వహించారు. అంతకుముందు మహా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని చిట్టోజు రజిత శ్రీనివాస్ దంపతులు నిర్వహించి, మహానదానాన్ని చేశారు. మహా అన్న ప్రసాద దాత శ్రీనివాస్ దంపతులను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు.ఈ పూజలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకార రమేష్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు,విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్, మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సూరాచారి తో పాటు విశ్వబ్రాహ్మణు సంగం నాయకులు, విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యోగాలో ఛాంపియన్గా నిలవాలి.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 8**




జిల్లా యోగా అసోసియేషన్ చైర్మన్ రవీందర్ సింగ్ ఈనెల 9న రంగారెడ్డి జిల్లాలోని ఎస్ఎంపి యూనివర్సల్ పాఠశాలలో జరిగే 12వ సబ్ జూనియర్స్ జూనియర్స్ రాష్ట్రస్థాయి యోగాసన స్పోర్ట్స్ చాంపియన్షిప్లో కరీంనగర్ జిల్లా యోగా క్రీడాకారులు ఛాంపియన్గా నిలవాలని కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. శనివారం స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో జిల్లా జట్టుతో ఫొటో ప్రోగ్రాం సందర్భంగా ఇటీవల జిల్లాకు ఎంపికైన యోగా క్రీడాకారులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి లో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు జిల్లా నుండి అత్యధిక క్రీడాకారులు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఇట్టి పోటీలకు 8 నుండి 18 సంవత్సరములలోపు వివిధ ఏజ్ కేటగిరీలలో ఎంపికైన 50 మంది బాలబాలికలు ఈ పోటీలలో పాల్గొంటున్నారని జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష - కార్యదర్శులు నాగిరెడ్డి సిద్ధారెడ్డి - గుంటి రామకృష్ణలు తెలిపారు. జిల్లా జట్టుకు జిల్లా యోగా అసోసియేషన్ కోశాధికారి స్వరూప చారి, యోగా కోచులు వి. కిష్టయ్య, పి. మల్లేశ్వరి, హసీనలు కోచ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నారని తెలిపారు

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

- పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వేములవాడ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి నిరుపేదలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన నాయకత్వం యువతకు ప్రేరణగా నిలుస్తోంది అన్నారు. ముఖ్యమంత్రి పై శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఆయనపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరగాయల కొమురయ్య, పులి రాంబాబు, చిలుక రమేష్, పీర్ మహమ్మద్, అన్నారం శ్రీనివాస్, కోయిల్ కార్ మస్తాన్, వంగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జన్మించిన బాబుకు ముఖ్యమంత్రి పేరు నామకరణం.

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 8**



బోనాల అశోక్ శ్వేత దంపతులకు పుట్టిన బాబుకు ముఖ్యమంత్రి పేరు నామకరం.

కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామానికి చెందిన బోనాల అశోక్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అడ్వకేట్ . దశాబ్ద కాలం నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిమాని. బోనాల అశోక్ శ్వేతా దంపతులకు ఆగస్టు 9 శనివారం రోజున 2025 సంవత్సరం వీరికి అబ్బాయి పుట్టాడు .బోనాల అశోక్ అబ్బాయి పుట్టినప్పటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నామకరణం చేయాలని చాలా ప్రయత్నం చేశాడు. అపాయింట్మెంట్ దొరకకపోవడం వలన నవంబర్ 8 శనివారం రోజున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా బోనాల అశోక్ కుమారునికి బోనాల రేవంత్ పటేల్ అనే నామకరణం చేశారు. తన అభిమాన నాయకుని పేరు పెట్టడం చాలా సంతోషంగా ఉందని బోనాల అశోక్ , కుటుంబ సభ్యులు చాలా సంతోషం వ్యక్తం చేశారు.

# ఆటో బైక్ ఢీ నూకలమర్రి వాసి మృతి

- పలువురికి గాయాలు, ఏరియా ఆసుపత్రికి తరలింపు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



బోయిన్ పల్లి మండలం కొదురుపాక ఎక్స్ రోడ్డు వద్ద శనివారం రాత్రి ప్యాసింజర్ ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొని జరిగిన రోడ్డు ప్రమాదంలో వేములవాడ గ్రామీణ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన మిడుదుల దేవయ్య (60) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే ఈ ఘటనలో పలువురికి గాయాలు కావడంతో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. అయితే దేవయ్య జగ్గరావుపల్లి లో ఉన్న తన కుమార్తె ఇంటి వద్ద జరిగిన శుభకార్యంలో పాల్గొని వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. ఇంకా ప్రమాద ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం నవంబర్ 09 2025

# ఎమ్మెల్యే ప్రమేయం లేకపోతే తడి బట్టలతో పోచమ్మ గుడికి రండి...

- గుడి నిర్మాణాలను ఏటీఎంలా మార్చుకున్నారు..
- ఎన్నికల అఫిడవిట్‌లో లేని ఆస్తులు ఇప్పుడెలా వచ్చాయి..
- ఎమ్మెల్యే కొడుకు పోలీస్ కాన్వాయ్ తో గ్రౌండ్ వెళ్లి ఎస్.ఐ క్రికెట్ ఆడతారా....
- బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి కొండపర్తి సంజీవ్



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 08:** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పోచమ్మ, ఎల్లమ్మ గుడుల కూల్చివేతకు ఎమ్మెల్యే ప్రమేయం లేకపోతే తడి బట్టలతో పోచమ్మ గుడికి రావాలని బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి కొండపర్తి సంజీవ్ సవాల్ విసిరారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే కొడుకుతో కలిసి పోలీస్ కాన్వాయ్ గ్రౌండ్‌కు వెళ్లి ఎస్.ఐ. క్రికెట్ ఆడతారా? అని సంధ్యారాణి ప్రశ్నించారు. హిందూ దేవాలయాలను తమ పార్టీ ప్రయోజనాలకు వాడుకుంటూ, గుడి నిర్మాణాలను ఏటీఎంలా మార్చుకున్నారని ఆమె ఆరోపించారు. గుడి పేరుతో దోపిడీ జరుగుతోందని చెప్పకనే చెప్పారు అంటూ ఆమె వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఎన్నికల అఫిడవిట్‌లో కోటి రూపాయలకు పైగా అప్పు, నాలుగు కోట్ల ఆస్తులు ఉన్నాయని ఎమ్మెల్యే స్వయంగా పేర్కొన్నప్పటికీ, ఇప్పుడు 25 కోట్ల రూపాయలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. అధికారులు ఎమ్మెల్యే కనుసైగల్లో పనిచేస్తున్నారని ఆమె ఆరోపించారు. అధికారులు మీ మాట వినకపోతే, ఎమ్మెల్యేగా ఉండటానికి అర్హత లేదు.. రాజీనామా చేయండి," అంటూ ఆమె డిమాండ్ చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీశారని, హిందువులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆమె కోరారు.అదే విధంగా అడిషనల్ కలెక్టర్‌పై ఇప్పటి వరకు ఎందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. గుడుల కూల్చివేత ఘటనల్లో కార్పొరేషన్ అధికారులు ప్రత్యక్షంగా ఉన్నారని, ఈ విషయంపై కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్తామని సంధ్యారాణి హెచ్చరించారు.ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ బినామీలు గుడుల కూల్చివేతలు అధికారుల వల్లే ఈ ఘటనలు జరిగాయని చెప్పడం అసత్యమని బీజేపీ నేతలు ఖండించారు.అధికారులు ఎమ్మెల్యే ఆజ్ఞతోనే ఈ చర్యలకు పాల్పడ్డారు. ఆయన కనుసైగల్లోనే పోలీసులు, కార్పొరేషన్ అధికారులు వ్యవహరిస్తున్నారని కొండపర్తి సంజీవ్ మండిపడ్డారు.అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, బీజేపీ నేతలు గుడుల కూల్చివేత ఘటనను ఇంతటితో విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు.అదే విధంగా, అధికారిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే భార్య పాల్గొనడమేంటని ప్రశ్నిస్తూ, ప్రజాస్వామ్యంలో ఇది అత్యంత దుర్వినియోగం అని సంధ్యారాణి పేర్కొన్నారు. మీ ప్రమేయం లేకుంటే తడి బట్టలతో పోచమ్మ గుడికి రండి... అప్పుడు మీ నిజాయితీని ప్రజలు నమ్ముతారని ఆమె సవాల్ చేశారు. హిందూ దేవాలయాల పట్ల అవమానకర చర్యలకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకునే వరకు బీజేపీ నిశ్చలంగా ఉండదని నేతలు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు మెరుగు హనుమంత్ గౌడ్, కోమల్ల మహేష్, జక్కుల నరహరి, గుండబోయిన భూమయ్య, అపర్ణ, సుభాష్, రాజయ్య, శ్యాంప్రసాద్ హరీష్ కోడూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై దొరికిన పుస్తెలతాడు పోలీస్ స్టేషన్ లో అప్పగించిన యువకులు

- యువకులను అభినందించిన పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 8**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో తేదీ 8 11 2025 రోజున మాచనపల్లి గ్రామానికి చెందిన కనవేనా తిరుపతి తండ్రి రాజమల్లు వయసు 32 మరియు కనవేనా ప్రశాంత్ తండ్రి కొమురయ్య వయసు 27 సంవత్సరాలు అను ఇద్దరూ వ్యక్తులు వారి యొక్క పనిమీద జమ్మికుంటలోని డిజి స్కూల్ వద్ద వెళుతూ ఉండగా అక్కడ వారికి పుస్తెలతాడు కనిపించగా దానిని తీసుకొని జమ్మికుంట పోలీస్ స్టేషన్లో అప్పగించినారు దీనిపై జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్ రామకృష్ణ గారు విచారించి ఆ పుస్తెలతాడు మల్యాల గ్రామానికి చెందిన నేరెళ్ల స్రవంతి భర్త మహేష్ వయసు 25 సంవత్సరాలు అను ఆమెది అని తెలుసుకొని వారిని పిలిపించి ఆ పుస్తెలతాడును ఆమెకి అప్పగించనైనది మాచినపల్లి గ్రామానికి చెందిన కనవేనా తిరుపతి కనవేనా ప్రశాంత్ లను బాధ్యతగా వ్యవహరించి పోలీస్ స్టేషన్లో పుస్తెలతాడుని అప్పగించినందుకు జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్ రామకృష్ణ అభినందించడం జరిగింది

## జమ్మికుంట పట్టణంలో ఘనంగా ఆద్వాని జన్మదిన వేడుకలు





**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 8**
బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వాని జన్మదిన వేడుకలను ఈరోజు జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బిజెపి పట్టణ శాక ఆధ్వర్యంలో కేక్ కోసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు,మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ మాట్లాడుతూ లాల్ కృష్ణ అద్వాని భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ రూపకర్తల్లో ఒకరిని,బిజెపి ఆవిర్భవించిన తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపి 2 పార్లమెంటు స్థానాలు గెలవడం జరిగిందని, ఆనాడు దేశంలోని అనేక రాజకీయ పార్టీలు బిజెపికి ఈ దేశంలో స్థానం లేదని వ్యంగ్యంగా మాట్లాడినప్పటికీ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో బిజెపి పార్టీ బలోపేతం కోసం అటల్ బిహారీ వాజ్ పాయ్ తో కలిసి అద్వాని అనేక కార్యక్రమాలు చేశారని బీజేపీ నాయకులు గుర్తు చేశారు. ముఖ్యంగా రామ మందిరం నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా లాల్ కృష్ణ అద్వాని గారు చేపట్టిన రథయాత్ర భారతీయ జనతా పార్టీ దేశంలో ఎదుగుదలకు ఎంతో దోహదపడిందని, దేశ రాజకీయాల్లో ఒక చెరగని ముద్ర వేసుకుందని వారు కొనియాడారు. అటల్ బిహారీ వాజ్ పాయ్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వంలో ఉప ప్రధానిగా, హోంశాఖ మంత్రిగా అద్వాని కీలక బాధ్యతల్లో పనిచేసి దేశానికి ఎనలేని కీర్తి తెచ్చే విధంగా పనిచేశారని, వాజ్ పాయ్, అద్వాని ముందు చూపుతో ప్రోక్రాన్ లో విజయవంతంగా అను పరీక్షలు నిర్వహించి భారతదేశ శక్తి, సామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేశారని కొనియాడారు. 1983 బీజేపీ పార్టీ అనే మొక్కను వాజ్ పాయ్, అద్వాని నాయకత్వంలో నాటితే అది ఈరోజు వృక్షమై దేశానికి మంచి ఫలాలు అందిస్తుందని సంపత్ రావు కితాబిచ్చారు. వాజ్ పాయ్, అద్వాని ఆశయాలకు అనుగుణంగా ఈరోజు నరేంద్ర మోడీ ప్రభుత్వం వికసిత భారత లక్ష్యంగా పనిచేస్తుందని, రాబోయే రోజుల్లో భారతదేశం ప్రపంచానికి విశ్వగురు కాబోతుందని బీజేపీ నాయకులు జోష్యం చెప్పారు. రాబోయే రోజుల్లో ఆద్వాని ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్,బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్,బీజేపీ నాయకులు పల్లపు రవి, కొమ్ము అశోక్, కైలాసకోటి గణేష్, బచ్చు శివకుమార్, ఇటుకాల స్వరూప తూడి రవిచందర్ రెడ్డి, రావుల శ్రీనివాస్, గండికోట సమ్మయ్య, మోడం రాజు, ఠాగూర్ రాకేష్ గర్రెపల్లి నిరుపా రాణి, బూరుగుపల్లి రామ్, శనిరపు రవి, కొండ్లె నాగేష్, పొనగంటి రవికుమార్, యాంసాని సమ్మయ్య, వీణవంక శివ దేవులపల్లి నవీన్, అప్పల రవీందర్, ముకుంద సుధాకర్, గట్టు రాకేష్ మైస భాగ్య, ఆకుల పోచయ్య,ఎర్ర వెంకటేష్, మిల్కూరి రాజు, ఆకుల తిరుపతి, బొంతల అమరేందర్ సిరియాల విజయ్, సుర రమేష్,మహ్మద్ లల్లు, చిలువేరు రాజు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 75వ వజ్రోత్సవ వేడుకలు...





**తెలుగు వెలుగు ప్రతిదీ గద్వాల నవంబర్ 8**
గద్వాల పట్టణంలోని టి టీ ఎన్ జి వో భవన్‌లి నందు టిటీ డబ్ల్యూ జె ఎఫ్ & ఐ ఎఫ్ డబ్ల్యూ జె ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ 75వ వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాము ముందుగా జాతీయ వ్యవస్థాపకులు కీర్తిశేషులు విక్రం రావుకు నివాళులర్పించి..
ఈ సందర్భంగా టితెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కమిటీ జోగులాంబ గద్వాల్ జిల్లా అధ్యక్షుడు బి.గిరిబాబు మాట్లాడుతూ ఆల్ ఇండియన్ ఫెడరేషన్ సేవలను కొనియాడారు. అనంతరం కమిటీ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు... అనంతరం,సీనియర్ జర్నలిస్టుల శాలువాతో ఘనంగా సత్కరించారు....ఈ కార్యక్రమం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ జోగులాంబ గద్వాల్ జిల్లా అధ్యక్షులు బి. గిరిబాబు, కార్యదర్శి వెంకటేశ్వర్లు. జాతీయ కౌన్సిలింగ్ నెంబర్ రంగమని. రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ అక్బర్ బాషా. సీనియర్ జర్నలిస్టుల ముకుందరావు. నాగరాజు శెట్టి.కాశపోవు జాను. పి. దేవేందర్ రెడ్డి.వెంకట్రావు. పరమేశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు...


## చొల్లేటి ఆకస్మిక మరణం బాధాకరం..

- కిషన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు



**తెలుగు వెలుగు -హుజురాబాద్:**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ సీనియర్ రాజకీయ వేత్త, పోతిరెడ్డి పేట గ్రామ మాజీ సర్పంచ్, ఎస్ఆర్ఎస్పి లోయర్ మానేర్ డ్యాం నీటి సంఘాల డిస్ట్రి బ్యూటరీ కమిటీ మాజీ అధ్యక్షుడు
చొల్లేటి కిషన్ రెడ్డి ఆకస్మిక మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శనివారం పోతిరెడ్డిపేట లోని వారి స్వగృహాన్ని నాయకుల తో కలిసి పోలాడి రామారావు సందర్శించి కిషన్ రెడ్డి పార్థివ దేహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుని కుమారులు అభిషేక్ రెడ్డి, వివేక్ రెడ్డి, భార్య లావణ్య ను, ఇతర కుటుంబ సభ్యులను పోలాడి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు. చోల్లేటి కిషన్ రెడ్డి హుజురాబాద్ ప్రాంతంలో సీనియర్ రాజకీయ వేత్త గా పార్టీల కతీతంగా అందరూ గౌరవించే వారని స్నేహ శీలిగా సామాన్యుల సమస్యలు పరిష్కరించే వారని, గ్రామ సర్పంచ్ గా ఉన్నప్పుడు అప్పటి మాజీ మంత్రులు ముద్దసాని దామోదర్ రెడ్డి, ఇనగాల పెద్ది రెడ్డి ల సహకారంతో ఉమ్మడి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడిని స్వగ్రామమైన పోతిరెడ్డిపేట గ్రామానికి రప్పించి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించి చట్టు పక్క గ్రామాల అభివృద్ధికి పాటు పడ్డారని గ్రామాభి వృద్ధికి ఎంతో సేవ చేశారని గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపుస్తున్నారని రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గ
మాజీ శాసన సభ్యుడు కేతిరెడ్డి సాయిరెడ్డి శిష్యునిగా, కేతిరి సుదర్శన్ రెడ్డి అనుచరుడిగా హుజురాబాద్ డివిజన్ ఓసి సంఘాల నాయకుడిగా ఉండి, రైతు ప్రజాసంఘాల నాయకుల తో కలిసి హుజురాబాద్, మానకొండూర్ నియోజకవర్గ ప్రజలకు రైతులకు ఎంతో సేవ చేశారని వారి సేవలు చిరస్మరణీయం అని కిషన్ రెడ్డి లాంటి ఆత్మీయ స్నేహ శీలిని కోల్పోవడం బాధాకరం అని పోలాడి రామారావు నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు ఆయన జ్ఞాపకార్థం హుజురాబాద్ కాకతీయ కెనాల్ క్యాంప్ ప్రధాన రహదారిలో రైతు ప్రజాసంఘాల తరపున చొల్లేటి కిషన్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని పోలాడి రామారావు ప్రకటించారు. రామారావు తో పాటు రైతు మిత్ర రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి స్వామిరెడ్డి , హుజురాబాద్ సింగిల్ విండో అధ్యక్షుడు ఎడవెల్లి కొండాల్ రెడ్డి, హుజురాబాద్ మాజీ జడ్పీటీసీ, బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కంకనాల విజయారెడ్డి, ప్రముఖ న్యాయవాది కంకనాల భగవాన్ రెడ్డి, హుజురాబాద్ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు పోల్సాని రామారావు , కల్లెపు మోహన్ రావు ఉమ్మడి జిల్లా ఆర్య వైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు తాటీపల్లి రాజన్న, కేతిరి రాజిరెడ్డి, పల్లె పాపిరెడ్డి,దండ విక్రమ్ రెడ్డి, వెల్దండి గౌతం హుజురాబాద్ క్లబ్ మెంబర్లు, చుట్టుపక్క గ్రామాల ప్రజలు కిషన్ రెడ్డి శ్రేయోభిలాషులు తదితరులు ఉన్నారు.

## పుట్టినరోజున మూగ జీవాలకు సంరక్షణ కోసం చేయూత



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 08:**
గోదావరిఖని ఇందిరానగర్ లో హ్యాండ్స్ 2 సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని ఏండ్ల నుండి నడుస్తున్న రామగుండం గోరక్షక శాలలో ఉన్న గోవుల సంరక్షణ కోసం ఆర్కే స్టడీ సర్కిల్ డైరెక్టర్ కటుకు ప్రవీణ్ ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్బంగా కటుకు ప్రవీణ్ మాట్లాడుతు ఇక నుండి ప్రతి నెల తనకు తోచిన విధంగా ఈ మూగ జీవాలకోసం సాయం చేస్తా అని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు ఈ మూగ జీవాలకోసం తమ తమ పుట్టినరోజు న ఏదో ఒక కార్యం చేయాలని అన్నారు. హ్యాండ్స్ 2 సర్వ్ ఫౌండేషన్ చైర్మన్ అరవింద్ దాస్ కటుకు ప్రవీణ్ దంపతులను అభినందిస్తు ప్రతి ఒక్కరు వీళ్ళని ఆదర్శంగా

## ఖనిలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 08:**
గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి హాజరై జన్మదిన కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 గ్యాస్ కలెక్షన్స్, సన్న బియ్యం, 10 లక్షల రూపాయల ఆరోగ్య శ్రీ పథకాలను అమలు చేస్తూ, రైతు భరోసా లాంటి సంక్షేమాలను దిగ్విజయంగా అమలు చేస్తూ పేదల పక్షపాతిగా నిలిచారని, అంతేకాకుండా బీసీలకు న్యాయం చేయాలని సంకల్పంతో 42 శాతం రిజర్వేషన్ సాధించాలని అసెంబ్లీలో తీర్మానం చేయించడం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణ దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా నిలవడం జరిగిందని, సంక్షేమ సారధిగా రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్న రేవంత్ రెడ్డి పక్షాన రాష్ట్ర ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దిటి బాలరాజు, గట్ల రమేష్, ఎండి ముస్తఫా, బొమ్మక రాజేష్, పెద్దల్లి ప్రకాష్, నాయిని ఓదెలు యాదవ్, సింహాచలం, ఉమాదేవి సాంబమూర్తి, మాలెం మధు, ఉల్లంగుల రమేష్, చుక్కల శ్రీనివాస్, ధోలికట్ట సతీష్, పంజా శ్రీనివాస్, దాసరి విజయ్, చెరుకు బుచ్చిరెడ్డి, గజాబింకర్ బాబు, శివ, గుడికందుల రవి, శ్రీనివాస్ రెడ్డి, శోభ, స్వప్న, హవీద్ రమేష్, గడ్డం శ్రీనివాస్, దశరథం, భూషణ్ గౌడ్, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు

ఆదివారం నవంబర్ 09 2025

# ఇల్లందకుంట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట నవంబర్ 8**

ఇల్లందకుంట మండల కేంద్రంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.

**ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యార్థి రాజకీయాల నుంచి ముఖ్యమంత్రి వరకు, జేపీటీసీ గా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీ గా, నేడు ముఖ్యమంత్రిగా అంచెలంచెలుగా ఎదిగిన గొప్ప నాయకుడు అని కొనియాడారు.

మన రాష్ట్రానికి ప్రజా సంక్షేమం, అభివృద్ధికి దిశా నిర్దేశం చేస్తున్న మా ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు.

రేవంత్ రెడ్డి తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే నాయకుడు. ఆయన రాజకీయ జీవితమంతా





పోరాటాలతో, ప్రజల సమస్యల పరిష్కారాల కోసం చేసిన కృషితో నిండిపోయింది. విద్యార్థి దశ నుంచి ప్రజా సమస్యల మీద స్పందిస్తూ, నేటి ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాహుల్ గాంధీ



భారత్ జోడో యాత్ర మార్గదర్శనంలో ప్రజలకిచ్చిన ఆరు హామీలు మహాలక్ష్మి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 లకే వంట గ్యాస్, రైతు భరోసా, బోనస్, ఏకకాలంలో 2 లక్షల లోపు రుణ మాఫీ, గృహ జ్యోతి ద్వారా 200 ల యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ, ఫీ రీయింబర్సుమెంట్స్ మరియు సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇస్తూ గొప్ప పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కి దక్కిందని అన్నారు.

అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారై ఉన్నప్పటికీ SC లకు ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్య వర్గీకరణ చట్టం చేసి అమలు చేస్తున్నారని అన్నారు.

బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలని అదీ స్థానిక సంస్థలలో, విద్యలో, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని శాసన సభలో బిల్లు పెట్టి, ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపడంలో ముఖ్యమంత్రి కీలక పాత్ర పోషించారని తెలిపారు.

ఇంత గొప్ప గొప్ప నిర్ణయాలతో తెలంగాణ ను దేశానికి ఆదర్శంగా నిలుపుతున్న ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కీ తెలంగాణ సమాజమంతా ఆశీర్వదించి అండగా నిలబడాలని కోరుతున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో:-దేవస్థానం చైర్మన్ ఇంగ్లీ రామారావు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గూడెం సారంగపాణి కనుమల్ల సంపత్ ఎక్కేటి సంజీవరెడ్డి పెద్ది శివకుమార్ దేవస్థానం ధర్మకర్తలు గోడిశాల పరమేశ్వర్ గోలి కిరణ్ కార్మికుల రాజేందర్ భోగం చిరంజీవి మూడెత్తుల మల్లేశం సింగిరెడ్డి గోపాల్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు మీసా రాజయ్య మేడదా తిరుపతిరెడ్డి మద్రి వీరారెడ్డి జిల్లెల్ల సందీప్ రెడ్డి బైరెడ్డి కొండారెడ్డి తోడేటి కిషన్ మూడేళ్ల రమేష్ బండి మల్లయ్య మేకల సురేష్ గోరుకుంట్ల స్వామి తెడ్ల బీరయ్య నాయకులు కనుమల్ల రామకృష్ణ గంగారం మహేష్ గొడుగు మానస బుర్ర రమేష్ సరిగమల సదానందం ఆరే రమేష్ రెడ్డి మారేపల్లి వేణు రావుల రాజబాబు మంక ఐలయ్య భోగం పృధ్వి మారేపల్లి వంశీ పెద్ది అభిలాష్ గుత్తికొండ రవికుమార్ గైకోటి రాజు గంధం రవీందర్ తోడేటి మధు రెడ్డి గుండారపు సాయికుమార్ జిల్లెల్ల జలంధర్ రేణిగుంట్ల రవీందర్ రెడ్డిసారంగం మురహరి రాజు పైడిపల్లి దేవేందర్ జక్కు కుమార్ ఎండి లాల్ మహ్మద్ కంచర్ల రవి బైరెడ్డి రామిరెడ్డి సత్తి రవి మనసాని రవి భోగం రాజేందర్ అంత మల్లారెడ్డి నల్ల సత్తి దాస రీ తిరుపతిరెడ్డి పప్పుల ఆయిల్ రెడ్డి కట్ల కుమారస్వామి బోయిని విష్ణు తెడ్ల సమ్మయ్య దారా నరేష్ మోత్కూరి శ్రీనివాస్ బాబర్ తెడ్ల బీరయ్య బండి శంకర్ లింగం కరట్ల పెల్లి మణి గుండారం కిరణ్ బక్కతట్ల స్వామి నక్క రాజేష్ మడిపల్లి సంపత్ యాదవ్ పెరుమండ్లరవికుమార్ మాచర్ల శ్రీనివాస్ మోత్కూరి గణేష్ బక్కతట్ల స్వామి ప్రవీణ్ ధంసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజిగిరి షరీఫ్ దర్గాలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 8**

తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం, సకల జనులకు న్యాయం చేకూర్చడమే లక్ష్యంగా కృషి చేస్తున్న జనహృదయ నేత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిలి జన్మదినం సందర్భంగా ముస్లింల ప్రముఖ పుణ్యక్షేత్రం బిజిగిర్ షరీఫ్ దర్గా లొ శనివారం రోజున లిహుజురాబాద్ నియొజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ తరపున దర్గాలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై,హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి, హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావలి రహమతుల్లాహ్ అలై సమాధులకు చాదర్లు సమర్పించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి దేశంలోనే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుంచాలని, బడుగు బలహీన వర్గాలకు



మరిన్ని సేవలు చేయాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినారు... ఈ సందర్భంగా తౌఫీక్ హుస్సేన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టినక అనేక చారిత్రాత్మక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినారని అందులో ముఖ్యంగా రైతు రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కు గ్యాస్, గురుకుల పాఠశాలకు నలుభై శాతం మెస్ చార్జీలు పెంచడం, విద్యావ్యవస్థలో సమూల మార్పు,పదకొండు వందల



కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాలలు, టీచర్ల నియామకం, వైద్య విద్య ఉపాధి పై ప్రత్యేక శ్రద్ధ చూపించడం జరిగిందని చెప్పినారు. ఈ కార్యక్రమంలో బిజిగిర్ షరీఫ్ మత గురువులు మౌలానా గులామ్ యాసిన్ సాహబ్‌బీఖాజా పాషా సాహబ్ తో పాటు దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్, జమ్మికుంట మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అలీ షరీఫ్,అజ్మత్, అబ్బాస్,సర్వర్, గౌస్, సాదిక్,అల్తాఫ్ ఇమ్రాన్ తదితరులు పాల్గున్నారు .....

# ముళ్ళ పొదలను తొలగిస్తున్న కార్పొరేషన్ సిబ్బంది.

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 8**



హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు 17వ డివిజన్లో విజయదుర్గ కాలనీ రోడ్ నెంబర్ 2 నుండి జగిత్యాల రోడ్ విపార్క్ వరకు రోడ్డుకు ఇరు వైపులా రహదారికి అడ్డంగా ఉన్న ముళ్ళ పొదల చెట్లనుతొలగించాలని ఇటీవల బీజేపీపశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో18వ డివిజన్ బూత్ అధ్యక్షులు కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా శనివారం మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది జెసిబి తో రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్ళ చెట్లను తొలగించడం పట్ల బీజేపీ నాయకులు జాడి బాల్ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, కాలనీవాసులు కమిషనర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ విలీన గ్రామాలైన రేకుర్తిలోని 18, 19 డివిజన్లో అనేక రహదారులలో ప్రజలు నడవాలంటే ఇబ్బందికరంగా ఉన్న రోడ్లను కమిషనర్ స్వయంగా పరిశీలించి ఇరువైపులా సైడ్ మోరీలను నిర్మించాలని, రోడ్లు వేయించాలని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రస్థాయి కలోత్సవాలలో ప్రథమ బహుమతి , జాతీయ స్థాయికి ఎంపికైన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థినినీ అభినందించిన జిల్లా కలెక్టర్ .

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 8**

విద్యార్థులకు అత్యుత్తమైన విద్యను అందించడం ద్వారా ఉత్తమమైన స్థానాలను స్థిరపడేందుకు అవకాశాలు చాలా ఉంటాయని , సమాజంలో సాధించగలుగుతారని కలెక్టర్ పమేలా సత్పతి అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయి కళోత్సవ పోటీలకు ఎంపికైన సందర్భంగా అభినందించి మాట్లాడారు.

అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులు అన్ని రంగాలలో అగ్రగామిగా కొనసాగడం చాలా గొప్ప విషయమని , విద్యార్థులకు అన్ని వేళల్లో చేయూతనిస్తున్న నరేందర్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించార.

ఇటీవల కాలంలో రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహింపబడిన కళోత్సవాలలో ప్రథమ స్థానం కైవసం చేసుకోవడమే కాకుండా జాతీయస్థాయి పోటీలకు ఎంపికోవడం చాలా గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు .విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సమగ్రమైన సమాచారాన్ని



ఇవ్వడమే కాకుండా ప్రత్యక్ష పద్ధతిలో బోధనను అందిస్తూ వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు.

పాఠశాలలో విద్యార్థులకు ఇష్టమైన రంగంలో నిపుణులైన ఉపాధ్యాయులుచే శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పారు . హైదరాబాద్లోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి కళోత్సవ్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి వి.శ్రీనిధి, 9వ తరగతి, పాటల పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనబరచడమే కాకుండా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని,జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవడం చాలా గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు.

కలెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చాలా ప్రోత్సాహం లభిస్తుందని , విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రుల ఆశయానం నెరవేర్చాలని కోరారు.విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి జాతీయ జాతీయస్థాయిలోనూ ప్రతిభను చాటి గొప్ప విజేతగా ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచి కృష్ణమూర్తి భౌతికయానికి పూలమాలు వేసివనివాళులు అర్పించిన మాజీ జెడ్పిటిసి

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 8**



జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వజ్ర కృష్ణమూర్తి నిన్న గుండెపోటుతో మరణించడం జరిగింది. అతని భౌతిక కాయానికి జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్. శ్రీరామ్ శ్యామ్, జమ్మికుంట మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఎర్రం రాజు.సురేందర్ రాజు కృష్ణమూర్తి భౌతిక కాయానికి పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణమూర్తి సర్పంచిగా ఉన్న సమయంలో అందరితో కలవడిగా ఉంటూ గ్రామ సమస్యలను తీర్చడంలో అనేక కృషి చేశారని వారు గుర్తు చేసుకున్నారు. పార్టీ ఏదైనాప్పటికీ కూడా అందరితో సోదర భావంగా ఉండేవారని వారు గుర్తు చేశారు. కృష్ణమూర్తి అకాల మరణం చెందడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులను మనోధైర్యంగా ఉండవలసిందిగా వారు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదానందం,కుమార్, అశోక్, వెంకటేష్ ఇతర నాయకులు.

# 48 గంటల్లో మైసమ్మ ఆలయాలు నిర్మించాలి

**- కేంద్ర మంత్రి బండి సంజయ్**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 08:**


రామగుండం మున్సిపాలిటీ పరిధిలోని గోదావరిఖనిలో దారిమైసమ్మ ఆలయాల కూల్చివేత రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్గా మారింది. గోదావరిఖని నుంచి ఎన్టీపీసీ వరకు రోడ్డు వెంట ఉన్న 46 దారి మైసమ్మ ఆలయాలను అధికారులు తొలగించారు. బుధవారం రాత్రి ప్రారంభమైన ఆలయాల కూల్చివేతలు గురువారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. ఈ నేపథ్యంలోనే దారి మైసమ్మ ఆలయాల కూల్చివేతలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ 46 దారి మైసమ్మ ఆలయాలను అధికారులు ఎలా కూల్చేస్తారని



ప్రశ్నించారు. అయితే, రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులను ఎందుకు వదిలేశారని ధ్వజమెత్తారు. హిందూ ఆలయాలంటే అంత చులకనా.. ఎంత ధైర్యమని కామెంట్ చేశారు. అధికారులకు 48 గంటల టైమ్ ఇస్తున్నానని కూల్చిన అన్ని దారి మైసమ్మ ఆలయాలను కట్టించాలని హెచ్చరించారు. లేని పక్షంలో రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులను కూడా కూల్చివేయాల్సిందేనని అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు కాగానే గోదావరిఖనికి వస్తానని,, అధికారుల సంగతి తేలుస్తానని వార్నింగ్ ఇచ్చారు. దారి మైసమ్మ ఆలయాలను కట్టించకపోతే.. తానే రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులన్నింటినీ కూల్చివేయిస్తానని అన్నారు. జరిగిన ఘటనపై ఆయన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీహర్ష, రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీలకు ఫోన్ చేసి అధికారుల తీరుపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ముసికే కుమార్ కి నేను తప్ప మరెవరు లేరు చిన్నాల సమ్మక్క

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట**



R.MADHUBABU
ADVOCTE
Jammikunta

To,
The manager ____ office Karimnagar
Sir I am send my client ( Chinnala Sammakka) public notice to your office
publish the said public Notice in Huzurabad edition
For the purpose of public information so kindly publish that.
Thanking you sir.

Ravikanti. Madhu Babu
Jammikunta
Cell: 9849736990

R.MADHU BABU M.Com., LLB
ADVOCATE
JAMMIKUNTA-505 122.

జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన సమస్త ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా యొక్క పేరు చిన్నాల సమ్మక్క భర్త తిరుపతి నివాసం మాచనపల్లి, గ్రామం వారి యొక్క స్వంత తమ్ముడు ముసికే కుమార్ తేదీ 04-11-2022 సంవత్సరంలో మృతి చెందినారు , అతనికి స్వంతా అక్క అయినా చిన్నాల సమ్మక్క ఒక్కరె వారసురాలు, ఇంకను వేరే ఎవ్వరు లేరని దృవకరణ కేసు వేసినది. ఈ యొక్క వారసత్వ ప్రకటన పై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు ఉన్నచో ఈ ఎవరు వారసులు లేరు అని హుజూరాబాద్ న్యాయ స్థానం లో ఓఏ స్.నంబర్. 97/2025 ద్వారా వారసత్వ బహిరంగ ప్రకటన వెలువడిన (7) రోజులలో ఈ క్రింది అడ్రసుకు తలియజేయగలరు, లేనిచో తదుపరి ఆక్షపణలు చెల్లనేరవాని తెలియజేయడం జరిగినది

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456